# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

తిరుపతి | మంగళవారం • 14-3-2023 • సంపుటి:7 • సంచిక:69 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


ఫాల్గుణమాసం, మంగళవారం, తిథి: సప్తమి, సా.8.22 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, ఉ.8.21 నుంచి రేపు ఉ.7.33 వరకు, వర్జ్యం: మ.1.39-3.13 వరకు, దుర్ముహూర్తం: మ.12.01-12.49 వరకు, రాహుకాలం: మ.3.23-సా.4.53 వరకు



2

## సిలికాన్ ప్రకంపనలు..

లక్ష ఉద్యోగాలకు ముప్పు

స్టార్టప్‌లలో ఆందోళన



భారతీయ సినీ చరిత్రలో ఇదొక మరపురాని ఘట్టం.. సువర్ణాక్షరాలతో లిఖించదగిన పర్వం.. ఇండియన్ సినిమాకు ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయిన 'ఆస్కార్' అవార్డును 'ఆర్ఆర్ఆర్' సాకారం చేసింది. అవార్డుల కుంభస్థలాన్ని బద్దలు కొడుతూ 'నాటు నాటు...' బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఉత్తమ పాటగా అవార్డును సొంతం చేసుకుంది.

# నాటు నాటుకు ఆస్కార్..!

చరిత్ర సృష్టించిన 'ఆర్ఆర్ఆర్'

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన తెలుగు సినిమా

భారత సినీ చరిత్రలో మరుపురాని ఘట్టం

కరతాళ ధ్వనులతో దద్దరిల్లిన డాల్బీ థియేటర్

ప్రశంసల వర్షం కురిపించిన ప్రముఖులు

'నాటు నాటు' సంవత్సరాల పాటు గుర్తుండిపోతుంది

ప్రధాని మోదీ అభినందనలు

వివరాలు 2






## 'నాటు నాటు' సంవత్సరాల పాటు గుర్తుండిపోతుంది..

ప్రధాని మోదీ అభినందనలు

## ఇండియన్ సినిమాకు ఇదో చారిత్రాత్మక రోజు..

ఆర్ఆర్ఆర్ టీమ్‌కి అమిత్ షా శుభాకాంక్షలు



వివరాలు

## 'నాటు నాటు..'తో తెలుగులోని మట్టి వాసనలు వెలుగులోకి తెచ్చారు : సీఎం కేసీఆర్





## తెలుగు సినిమా జెండా రెపరెపలాడింది

ఆర్ఆర్ఆర్ టీమ్‌కు ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు



## చలామణీలో రూ.130 కోట్ల డిజిటల్ రూపాయిలు

నకిలీ నోట్ల అరికట్టేందుకే పెద్ద నోట్ల రద్దు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

2



## 'అదానీ'పై విచారణకు ప్రభుత్వ కమిటీ ఏమీ లేదు

కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి

న్యూఢిల్లీ, మార్చి 13: అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై విచారణకు ప్రభుత్వం ఎలాంటి కమిటీ ఏర్పాటు చేయలేదని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి ..మిగతా 2లో

# నేడు జనసేన ఆవిర్భావ సభ..

వారాహి వాహనంలో పవన్

పలు సంఘాల నేతలతో వరుస సమావేశాలు

ఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహాలు సిద్ధం

ర్యాలీలు, సభలపై ప్రభుత్వం ఆంక్షలు

వారాహి ఆగదు... పోలీసులకు మా సహకారం ఉంటుంది : నాదెండ్ల



**అమరావతి, మార్చి 13 (మనం న్యూస్):** జనసేనాని పవన్ కల్యాణ్ ఏపీలో బిజీబిజీగా ఉన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బీసీ సదస్సు, కాపు సంఘాలతో సమావేశం నిర్వహించారు. నేడు మచిలీపట్నంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. ఏపీలో అధికారంలో కోసం జనసేనాని వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం బీజేపీతో పొత్తులో కొనసాగుతున్న పవన్.. టీడీపీతో పొత్తు పెట్టుకోవడంపై కూడా చర్చలు జరుపుతున్నారు. ఎన్నికల నాటికి జనసేన, టీడీపీ పొత్తు ఖాయం అనే ప్రచారం జరుగుతోంది. ఈసారి తెలుగుదేశం పార్టీతో పొత్తులతో ఎన్నికలకు వెళ్లి అధికార వైసీపీని ఓడించాలని భావిస్తున్నారు. పవన్‌ను సీఎం చేసి చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాని కాపు సంఘం నేత హరిరామ జోగయ్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైయ్యాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రజల్లోకి వెళ్లాని జనసేనాని నిర్ణయించారు. ఈ క్రమంలో రేపు జనసేన పార్టీ పదవ ఆవిర్భావ సభను భారీగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఈసారి ఎలాగైనా ఎన్నికలలో తమ సత్తా చాటాలని భావిస్తున్న ..మిగతా 2లో

## ఎన్నికలు అపహాస్యమవుతున్నా చర్యలు తీసుకోరా?

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



**అమరావతి, మార్చి 13 (మనం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలు అపహాస్యం అవుతుంటే అధికారులు చర్యలకు దిగకపోవడం దారుణమని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన చర్చించారు. పోలింగ్లో అక్రమాలు, వైకాపా దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులను పార్టీ నేతలు అధినేతకు వివరించారు. నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాల నేపథ్యంలో వైఎస్సార్, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో చోటుచేసుకున్న అక్రమాలు, ఉదయం నుంచి జరిగిన ఘటనలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి బస్సులు, ప్రత్యేక వాహనాల్లో ప్రజలను తరలించి దొంగ ఓట్లు వేయిస్తున్నా యంత్రాంగం మౌనంగా ఉందని ఆయన ఆరోపించారు. పట్టభద్రులు ఓటు వేయాల్సిన ఈ ఎన్నికల్లో అనర్హులు, నిరక్ష్యరాస్యులతో వైకాపా నేతలు బోగస్ ఓట్లు వేయిస్తున్నారని చంద్రబాబు ..మిగతా 2లో



## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

యువజన సర్వీసుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ వాణీమోహన్

ఎస్ఆర్ఎంలో ముగిసిన మహిళా దినోత్సవ వేడుకలు

8 మంది మహిళలకు ఉత్తమ ప్రతిభా మహిళా అవార్డులు

**అమరావతి, మార్చి 13, మనం న్యూస్:** సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడా సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారిణి డాక్టర్ జీ వాణీమోహన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మహిళా దినోత్సవాల ముగింపు వేడుకలకు డాక్టర్ వాణీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకల కన్వీనర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం అధ్యక్షతన జరిగిన సభలో వాణీమోహన్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నేడు అనేక రంగాల్లో మహిళల అప్రతిహతమైన అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. సమానత్వం కోసం మరింత పోరాటపటిమ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా మాట్లాడుతూ, ..మిగతా 2లో

# పవన్ నాలుకకు నరం లేదు..

ఏదైనా మాట్లాడతాడు

నోరు విప్పితే అన్నీ అబద్ధాలే

హరిరామజోగయ్యకు పవన్ టోపీ పెట్టాడు

ప్రజలు అమాయకులు కాదు

చంద్రబాబు కోసం సీఎంపై విషం చిమ్ముతున్నారు

మాజీ మంత్రి పేర్నినాని



**అమరావతి, మార్చి 13 (మనం న్యూస్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు మాజీ మంత్రి పేర్ని నాని. పవన్ కళ్యాణ్ నాలుకకు నరం ఉండదు.. ఎప్పుడు ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదు. కాపులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిస్తే ఈ ప్రభుత్వం మారిపోతుందట. ప్రభుత్వం ఎందుకు మారాలి? ఎవరి చేతుల్లోకి ..మిగతా 2లో



## ఆధారాల ధ్వంసంలో అవినాష్‌రెడ్డి పాత్ర

10 డాక్యుమెంట్లు, 35 మంది సాక్షుల వాంగ్మూలాలు, కొన్ని ఫొటోలను కోర్టుకు సమర్పించింది

హైకోర్టుకు తెలిపిన సీబీఐ

2

# నేటి నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు




**అమరావతి, మార్చి 13 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ 2023-24 సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం అసెంబ్లీ, మండలి బీఏసీ సమావేశాలు జరుగుతాయి. ఆపై మధ్యాహ్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలోనే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బిల్లులను కేబినెట్ ఆమోదించనుంది. ఇక.. కీలకమైన 2023-24 వార్షిక బడ్జెట్ను ఈ నెల 17వ తేదీన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టనున్నారు. ఇక ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24వ తేదీ వరకు జరిగే అవకాశాలున్నాయి. ఈ ఏడాది రూ. 2లక్షల 60 వేల కోట్లకు పైగా బడ్జెట్ ఉండే అవకాశం కనిపిస్తోంది. సంక్షేమంతో పాటు వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన దిశగా ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. పైగా వచ్చే ఏడాదిలో ఎన్నికల నేపథ్యంలో ఇదే పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో దృష్టి ..మిగతా 2లో



## విశాఖే రాజధాని నో డౌట్..

సీఎం జగన్‌ది గొప్ప పాలసీ

మంత్రి సీదిరి అప్పలరాజు

2

**మంచిమాట**

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.

శుభోదయం

# 'నాటు నాటు'కు ఆస్కార్..!

లాస్‌ఏంజిల్స్: లాస్ ఏంజిల్స్ వేదికగా 95వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో పోటీ పడిన 'అప్లాజ్' (టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్), 'లిఫ్ట్ మి అప్' (బ్లాక్ పాంథర్: వకాండా ఫెరవర్), దిస్ ఈజ్ ఏ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'హోల్ మై హ్యాండ్' (టాప్‌గన్ మావెరిక్) పాటలను వెనక్కి నెట్టి 'నాటు నాటు..'(ఆర్‌ఆర్‌ఆర్) ఆస్కార్ దక్కించుకుంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు' ప్రకటించగానే డాల్బీ థియేటర్ కరతాళ ధ్వనులతో దద్దరిల్లిపోయింది. ఆస్కార్ అవార్డును అందుకున్న 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ ఆనందోత్సాహల్లో మునిగిపోయింది. అంతకుముందు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ లైవ్ ప్రదర్శనతో డాల్బీ థియేటర్ దద్దరిల్లిపోయింది.

### చరిత్ర సృష్టించిన 'నాటు నాటు'

ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'ఆర్‌ఆర్‌ఆర్'. గతేడాది విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, రూ.1000కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అంతేకాదు, గోల్డెన్ గ్లోబ్, సినీ క్రిటిక్స్ అవార్డులను సొంతం చేసుకున్న ఈ సినిమాపై.. హాలీవుడ్ దిగ్గజాలు జేమ్స్ కామెరూన్, స్పీల్ బర్గ్ ప్రశంసల వర్షం కురిపించారు. రాజమౌళి దర్శకత్వ ప్రతిభను ఎంతో మెచ్చుకున్నారు. ఇక భాషతో సంబంధం లేకుండా 'నాటు నాటు...' పాట ప్రపంచ సినీ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఆ ఉత్సాహంతోనే 'ఆర్‌ఆర్‌ఆర్' మూవీ వివిధ కేటగిరిల్లో ఆస్కార్ అవార్డులకు పోటీ పడగా, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు...'కు ఆస్కార్ నామినేషన్స్ తుది జాబితాలో చోటు దక్కించుకుంది. స్వరమణి కీరవాణి స్వరాలు సమకూర్చిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించగా, కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ప్రేమ్ రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు. ఈ పాట విడుదలైన నాటి నుంచే అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకుని ఇప్పుడు భారతీయ సినీ పరిశ్రమకు ఆస్కార్ అవార్డును అందించింది. అంతేకాదు, ఆస్కార్ అందుకున్న తొలి భారతీయ చిత్రంగానూ 'ఆర్‌ఆర్‌ఆర్' చరిత్ర సృష్టించింది.

### అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన 'నాటు నాటు'

అసాధ్యం సుసాధ్యమయింది. తెలుగు సినిమాలకూ ఆస్కార్ వస్తుందా? అంటూ వెటకారం చేసిన స్వదేశీయులకే విదేశీయులు సైతం మెచ్చేలా సమాధానం ఇచ్చిన ఘనత నిస్సందేహంగా మన తెలుగువారికి దక్కింది. ప్రపంచం నలుదిశలా ఉన్న తెలుగువారు, భారతీయులు అందరూ ఆశించినట్టుగానే తెలుగుపాటకు ఆస్కార్ పట్టాభిషేకం చేసింది. ఎస్.ఎస్.రాజమౌళి మేగ్నమ్ ఓపస్ 'ట్రిపుల్ ఆర్' చిత్రానికి ఎమ్.ఎమ్.కీరవాణి స్వరపరచిన బాణీలకు అనువుగా చంద్రబోస్ పలికించిన నాటు నాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ లభించింది. అంత ఖర్చు పెట్టారు, ఇంత ఖర్చు పెట్టారు. అందువల్లే ఆస్కార్ వచ్చింది అంటూ కొందరు కువిమర్శలు చేశారు. నిజానికి అక్కడ నామినేషన్ దక్కించుకున్న చిత్రాలకు ప్రచారం చేయడానికి కొంత ఖర్చు అవుతుంది. ఎందుకంటే ఆస్కార్ సభ్యులకు మనం నామినేషన్ దక్కించుకున్న విభాగంలోని అంశాన్ని ప్రదర్శించడానికి, వారికి మన భాషను వివరించడానికి తదితర అంశాలకు కొంత ఖర్చు చేయవలసి ఉంటుంది. ఆ ఖర్చు మన కరెన్సీలో అధికంగా కనిపించవచ్చు. అంతేకానీ, ఇదేదో డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిన అవార్డులు కావు. నిస్సందేహంగా ప్రతిభకు పట్టాభిషేకం చేసేవే ఆస్కార్ అవార్డులు!

## 'నాటు నాటు' సంవత్సరాల పాటు గుర్తుండిపోతుంది.. : ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 13: 95వ అకాడెమీ అవార్డ్స్‌లో బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్‌ను గెలుచుకున్న 'నాటు నాటు' వైరల్ సాంగ్ కోసం సంగీత స్వరకర్త ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, గ్లోబల్ హిట్ ఫిల్మ్ 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర బృందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఈ విజయాన్ని 'అసాధారణమైనది'గా పేర్కొంటూ.. 'నాటు నాటు'కి ప్రపంచవ్యాప్త ఆదరణ ఉందని, ఇది రాబోయే సంవత్సరాలకు గుర్తుండిపోయే పాటగా ఉంటుందని ప్రధాని అన్నారు. విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కు అభినందనలు తెలిపారు. రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ పాడిన ఈ పాట మార్చి 2022లో విడుదలైన వెంటనే అత్యంత ప్రజాదరణ పొందింది. ఈ సంవత్సరం ప్రారంభంలో జనవరిలో 'నాటు నాటు' గోల్డెన్ గ్లోబ్ 2023లో ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా అవార్డును గెలుచుకుంది. మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ అవార్డు క్రిటిక్స్ ఛాయిస్ అవార్డును కూడా గెలుచుకుంది. స్వరకర్త ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్కు ఆస్కార్లు ప్రదానం చేయబడ్డాయి. ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన ఆర్‌ఆర్‌ఆర్ నుంచి చాలా వైరల్ అయిన ఈ ట్రాక్లో నటులు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఉన్నారు. వీరంతా అకాడమీ అవార్డులకు హాజరయ్యారు. 'నాటు నాటు' హెవీ వెయిట్ పోటీదారులను ఓడించింది. రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాడారు. అయితే రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ఆస్కార్ వేదికపై దానిని ప్రదర్శించలేదు. మరో ట్వీట్లో ప్రధాని మోదీ.. ఆస్కార్‌లో రెండో విజయం సాధించినందుకు డాక్యుమెంటరీ చిత్రనిర్మాతలు కార్తికి గోన్సాల్వేస్, గునీత్ మోంగాలను కూడా అభినందించారు. వారి డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్గా ఆస్కార్ను గెలుచుకుంది. 'వారి పని సుస్థిర అభివృద్ధి, ప్రకృతికి అనుగుణంగా జీవించడం ప్రాముఖ్యతను అద్భుతంగా హైలైట్ చేస్తుంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## ఇండియన్ సినిమాకు ఇదో చారిత్రాత్మక రోజు..: అమిత్ షా

95వ అకాడమీ అవార్డ్స్‌లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో 'నాటు నాటు' పాట ఆస్కార్ పురస్కారాన్ని గెలిచినందుకు గాను.. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రబృందానికి కేంద్రం హోంమంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలిపారు. ఇండియన్ సినిమాకు ఇదో చారిత్రాత్మక దినమని కొనియాడారు. నాటు నాటు పాట ఆస్కార్ సొంతం చేసుకొని.. సరికొత్త చరిత్ర సృష్టించిందని ట్విటర్ మాధ్యమంగా పేర్కొన్నారు. ''భారతీయ చిత్రసీమకు ఇదో చారిత్రాత్మక దినం. నాటు నాటు పాట ఆస్కార్ అవార్డ్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఈ పాట భారతీయుల నోళ్లలో నానడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియుల్ని ఉర్రూతలూగించింది. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రబృందానికి శుభాకాంక్షలు'' అంటూ ట్వీట్ చేస్తూ.. రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్, ఎన్టీఆర్, రామ్ చరణ్ పేర్లను అమిత్ షా ట్యాగ్ చేశారు.

## తెలుగు సినిమా జెండా రెపరెపలాడింది

అమరావతి, మార్చి 13: ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు'కు ఆస్కార్ రావడంపై ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పాటకు అంతర్జాతీయంగా గుర్తింపు రావడం పట్ల గర్వంతో ఉప్పొంగిపోతున్నట్లు జగన్ చెప్పారు. దర్శకుడు రాజమౌళి, నటులు ఎన్టీఆర్, రామ్‌చరణ్, సంగీత దర్శకుడు కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ సహా మొత్తం చిత్ర బృందాన్ని ఆయన అభినందించారు. తనతో సహా కోట్లాది తెలుగు ప్రజలు, భారతీయులు గర్వపడేలా చేశారని జగన్ కొనియాడారు.

ఆస్కార్ పోటీలో తెలుగువారు ప్రపంచానికి టార్చ్ బేరర్‌లా నిలవటం గర్వకారణమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. 95ఏళ్ల ఆస్కార్ చరిత్ర లో 'నాటు నాటు' పాట చరిత్ర సృష్టించి తెలుగునేలను పులకింపజేసిందని కొనియాడారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు కీరవాణి, గీత రచయిత చంద్రబోస్ తదితరులకు ఆయన అభినందనలు తెలిపారు. టీమ్ లీడర్ రాజమౌళి అయినా జూ.ఎన్టీఆర్, రామ్ చరణ్, ప్రేమ్ రక్షిత్, కాలభైరవ అంతా కలిసి ఓ చరిత్ర సృష్టించారని చంద్రబాబు కొనియాడారు.

## 'నాటు నాటు..'తో తెలుగులోని మట్టి వాసనలు వెలుగులోకి తెచ్చారు : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 13: ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని 'నాటు నాటు..'కు ఆస్కార్ దక్కడంపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. విశ్వ సినీ యవనికపై తెలుగు సినిమా సత్తా చాటిందన్నారు. ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డు గెలుచుకోవడం తెలుగువారికి గర్వకారణమని సీఎం కొనియాడారు. నాటు నాటు పాటలో పొందుపరిచిన పదాలు.. తెలంగాణ సంస్కృతి, తెలుగు ప్రజల అభిరుచికి, ప్రజా జీవన వైవిధ్యానికి అద్దం పట్టాయన్నారు. ఈ పాట ద్వారా తెలుగులోని మట్టి వాసనలను వెలుగులోకి తీసుకొచ్చారంటూ గీత రచయిత చంద్రబోస్ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి, నటులు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, సినిమా నిర్మాత డీవీవీ దానయ్య, ఇతర సాంకేతిక సిబ్బందికి సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆస్కార్ అవార్డుతో తెలంగాణ కేంద్రంగా, హైదరాబాద్ గడ్డమీద దినదినాభివృద్ధి చెందుతున్న తెలుగు సినిమా పరిశ్రమ కీర్తి విశ్వవ్యాప్తం అయిందని కేసీఆర్ అన్నారు. ఈ అవార్డు తెలుగు రాష్ట్రాలకే కాకుండా.. భారతీయ సినీ పరిశ్రమ, యావత్తు భారతదేశానికే గర్వకారణమన్నారు. తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి, విస్తరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. కరోనా కాలంలో కష్టాలు చుట్టిముట్టిన తెలుగు సినిమా పరిశ్రమకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆస్కార్ అవార్డు స్ఫూర్తితో తెలుగు సినీ పరిశ్రమ భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలన్నారు. వైవిధ్యభరిత కథలతో ప్రజా జీవితాలను ప్రతిబింబించే సినిమాలు మరిన్ని రావాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## సిలికాన్ ప్రకంపనలు..

లండన్, మార్చి 13: డిపాజిటర్లు పెద్ద ఎత్తున నిధులను ఉపసంహరించుకోవడంతో దివాళా తీసిన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ ప్రభావం చాలా దేశాలపై పడుతోంది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్వీబీ) మూసివేత పట్ల స్టార్టప్ సంస్థలు ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ వైఫల్యం వల్ల ఇందులో డిపాజిట్ చేసిన 10,000 చిన్న వ్యాపార సంస్థలు తమ ఉద్యోగులకు రాబోయే 30 రోజుల్లో జీతాలు ఇవ్వలేవని, మూతబడే ప్రమాదమూ ఉందని.. లక్ష మంది ఉద్యోగులపై ఈ ప్రభావం పడుతుందని పేర్కొంటూ అమెరికా ప్రభుత్వానికి అంకుర సంస్థల ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ పిటిషన్ సమర్పించింది. తమ పరిధిలోని అంకుర సంస్థల్లో మూడో వంతు కేవలం ఎస్వీబీ ఖాతాలనే కలిగి ఉన్నాయని తెలిపింది. ఈ పిటిషన్‌పై అంకుర సంస్థలు, చిన్న వ్యాపార సంస్థలకు చెందిన 3,500 మంది సీఈవోలు, 2 లక్షల మంది ఉద్యోగులు సంతకాలు చేశారు. ఈ సంస్థ భారత్‌లోని 200 స్టార్టప్‌లతో పాటు అమెరికాలో వేలాది స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టింది. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ అంశంపై వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ వై కాంబినేటర్ సంస్థ సీఈవో, ప్రెసిడెంట్ గార్రీ టాన్ అమెరికా ట్రెజరీ కార్యదర్శి జానెట్ యెల్లెన్, ఇతర ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లను భారీగా పెంచడమే సిలికాన్ వ్యాలీ బ్యాంక్ కుప్పకూలడానికి కారణమని అమెరికా ఆర్థిక మంత్రి జానెట్ యెల్లెన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఎస్వీబీ బాండ్లు, తనఖా ఉన్న సెక్యూరిటీల మార్కెట్ విలువ పడిపోయిందని, అదే ప్రస్తుత స్థితికి కారణమని విశ్లేషించారు. ఈ ప్రభావం ఇతర బ్యాంకులపై పడదనే భరోసాను ఇచ్చారు. సిలికాన్ వ్యాలీ బ్యాంక్ దివాలా నేపథ్యంలో అమెరికా దిద్దుబాటు చర్యలకు దిగింది. బ్యాంకుల డిపాజిటర్లకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక నిధినిఏర్పాటు చేయాలని ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డీఐసీ), ది ఫెడరల్ రిజర్వు యోచిస్తున్నట్లు సమాచారం.

## చలామణీలో రూ.130 కోట్ల డిజిటల్ రూపాయిలు

న్యూఢిల్లీ: చట్టబద్ధ కరెన్సీకి అదనంగా తీసుకొస్తున్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (ఇ-రూపీ) ప్రయోగాలు దేశంలో కొనసాగుతున్నాయి. రిటైల్, టోకు విభాగాల్లో ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్న ఈ కరెన్సీ విలువ ప్రస్తుతం రూ.130 కోట్లపైనే ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఫిబ్రవరి 28 నాటికి రిటైల్ డిజిటల్ రూపాయలు రూ.4.14 కోట్లు, హోల్‌సేల్ రూ.126.27 కోట్లు చొప్పున చలామణీలో ఉన్నాయని లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ రూపాయిని గతేడాది ప్రారంభించిన సంగతి తెలిసిందే. నవంబర్ 1న హోల్సేల్ విభాగంలో, డిసెంబర్ 1 నుంచి రిటైల్ విభాగంలో దీని ప్రయోగాలు ప్రారంభిం చింది. ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు కొన్ని ప్రైవేటు బ్యాంకులు కలిపి మొత్తం 9 బ్యాంకులు హోల్సేల్ పైలట్ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. బ్యాంకులు అందించే డిజిటల్ వ్యాలెట్ల ద్వారా డిజిటల్ రూపాయితో లావాదేవీలు జరపొచ్చని కేంద్రమంత్రి చెప్పారు. టీ దుకాణదారులు, పండ్ల విక్రేతలు, వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారులతో పాటు రిటైల్ ఔట్లెట్లు, పెట్రోల్ పంపులు కూడా ఈ ప్రయోగాల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. కొన్ని ఆన్లైన్ వ్యాపార సంస్థలు సైతం ఉన్నాయని చెప్పారు. ప్రయోగాల్లో భాగంగా సాంకేతిక పనితీరు, డిజైన్ గురించి తెలుసుకుంటున్నామని, వచ్చే అభిప్రాయాల ఆధారంగా ఇ-రూపీని దశలవారీగా విస్తరించే అంశంపై దృష్టి సారించనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.

### చలామణీలో ఉన్న నగదు రూ.31 లక్షల కోట్లు

2014 నాటికి ఆర్థిక వ్యవస్థలో చలామణీలో ఉన్న నగదు విలువ రూ.13 లక్షల కోట్లుగా కాగా.. ఆ విలువ 2022 నాటికి రూ.31.33 లక్షల కోట్లకు చేరిందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభకు వెల్లడించారు. 2014లో జీడీపీలో 11.6 శాతంగా ఉన్న నగదు విలువ (నోట్లు, నాణేలు కలిపి) వాటా 2022 మార్చి 25 నాటికి 13.7 శాతానికి పెరిగిందని చెప్పారు. పెద్ద నోట్ల రద్దు కారణంగా 2016 మార్చి నాటికి రూ.16.63 లక్షల కోట్లుగా ఉన్న నగదు విలువ.. 2017 మార్చి నాటికి రూ.13.35 లక్షల కోట్లకు పడిపోయింది. ఆ మరుసటి ఏడాది నుంచి మళ్లీ పెరుగుతూ వచ్చింది. నగదు రహిత ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నల్లధనం నిరోధించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం తమ ఉద్దేశమని ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నకిలీ నోట్ల అరికట్టేందుకే పెద్ద నోట్ల రద్దు చేపట్టినట్లు తెలిపారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

పురుషులతో సమానంగా మహిళలు ప్రగతి సాధిస్తున్నారన్నారు. యూనివర్సిటీలోని మహిళా ఉద్యోగులందరికీ డిజిటల్ నాలెడ్జిను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ, యూనివర్సిటీలో సెంటర్ ఫర్ స్పోర్ట్స్ సైన్సు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ ముందుకు రావాలని కోరారు.ఐజీకార్ రీసెర్చ్ హెడ్ డాక్టర్ విద్యా సుందరరాజన్, మంగళగిరి ఎయిమ్స్ డీన్ డాక్టర్. దీప్తిలు కూడా ప్రసంగించారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ లక్ష్మీరాజ్యం వారోత్సవాల నివేదికను సమర్పించారు. కురగల్లులో 60, నీరుకొండలో 110, ఎస్ఆర్ఎంలో 80, నిడమర్రులో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కురగల్లు, నీరుకొండ, నిడమర్రు గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల నిర్వహణకు సహకరించిన ఐజీకార్, ఎయిమ్స్ వైద్యులు, సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. నీరుకొండలో వైద్య శిబిరం నిర్వహణకు అన్ని విధాలా సహకారం అందించిన మాదల శ్రీనివాసరావును సత్కరించి జ్ఞాపికను ప్రదానంచేశారు.8 మంది శ్రామిక మహిళలకు ఉత్తమ ప్రతిభా అవార్డులు.....ఈ సందర్భంగా వీఎస్ రావు ఫౌండేషన్ తరపున 8 మంది శ్రామిక మహిళలకు ఉత్తమ మహిళా ప్రతిభా అవార్డులను ప్రదానం చేశారు. శీలం శాంతి, కట్టెపోగు శిరీష, పి భార్గవి, పాలకాయల సుజాత, కావూరి నాగలక్ష్మి, కేవీ శ్రీలక్ష్మి, తాళ్లూరి బుజ్జి, పురపాటి పద్మావతిలు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. అవార్డు కింద ఒక్కొక్కరికీ రూ. 2 వేల నగదు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, కార్యక్రమ నిర్వాహణ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మారం పార్థసారథి, డైరెక్టర్లు అనూప్ సింగ్ సూర్యవంశీ, మనీష్ కుమార్, అనిల్ నిగమ్, పంకజ్ బల్వేరియా తదితరులు పాల్గొన్నారు.

## ఆధారాల ధ్వంసంలో అవినాష్‌రెడ్డి పాత్ర

హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనపై సీబీఐ తీవ్రమైన చర్యలు తీసుకోకుండా ఆదేశించాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిష్ప తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. అవినాష్ విచారణకు సంబంధించిన వివరాలను సీల్ కవర్లో హైకోర్టుకు సీబీఐ అందించింది. 10 డాక్యుమెంట్లు, 35 మంది సాక్షుల వాంగ్మూలాలు, కొన్ని ఫొటోలను కోర్టుకు సమర్పించింది. అవినాష్ విచారణను ఆడియో, వీడియో ద్వారా రికార్డు చేస్తున్నట్లు కోర్టు దృష్టికి సీబీఐ తీసుకొచ్చింది. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంలో అవినాష్ పాత్ర ఉందని.. ఆయనపై తీవ్ర చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇవ్వొద్దని హైకోర్టును కోరింది. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పు వెల్లడించే వరకు అవినాష్‌ను అరెస్టు చేయొద్దని సీబీఐను ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది. తదుపరి విచారణపై స్టే ఇవ్వాలన్న పిటిషన్‌పైనా ఉన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. భాస్కర్ రెడ్డిని విచారణ అంశం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. విచారణ హైదరాబాద్‌కు బదిలీ అయితే కడపకు ఎందుకు పిలిచారని ప్రశ్నించింది. కడపలో విచారణకు తాము పిలవలేదని సీబీఐ తెలిపింది. మరోవైపు సీబీఐ ఆఫీసు వద్ద అవినాష్ ప్రెస్‌మీట్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు జరుగుతుండగా ప్రెస్ మీట్ ఏంటని ప్రశ్నించింది.

## నేడు జనసేన ఆవిర్భావ సభ..

(మొదటిపేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ ఇప్పటినుంచే ప్రజల బలం పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మచిలీపట్నం సభ ద్వారా పవన్ ఎన్నికల శంఖారావం పూరిస్తారని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికలకు దిశా నిర్దేశం చేస్తారని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు భావిస్తున్నారు. గతంలో ఇప్పటం సభకు ఇచ్చినట్టే 100 ఎకరాల భూమిని సభ నిర్వహణ కోసం మచిలీపట్నం రైతులు ఇచ్చారు. సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జనసేనాని కోరారు. జనసేన ఆవిర్భావ సభ కోసం పవన్ కళ్యాణ్ తాను ఎన్నికల ప్రచారానికి సిద్ధం చేసుకున్న ప్రచార రథం వారాహి వాహనంలో మచిలీపట్నానికి వెళ్లనున్నారు. పవన్ కల్యాణ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి పేర్ని నాని ఇలాకాలో జనసేన సభ జరుగుతుండడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### ర్యాలీలు, సభలపై ఆంక్షలు

జనసేన ఆవిర్భావ సభ సందర్భంగా ర్యాలీలు, సభలపై పోలీసులు ఆంక్షలు విధించారు. జాతీయ రహదారిపై ర్యాలీలు, సభలకు అనుమతి లేదని కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్-30 అమల్లో ఉందన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఏర్పాట్లు చివరి దశలో ఉన్నాయి: నాదెండ్ల

అంతర్జాతీయ స్థాయిలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు గుర్తింపు తెచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్ర బృందాన్ని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మహనోహర్ అభినందించారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ జనసేన జెండాను ఆయన ఆవిష్కరించారు. పార్టీ 10వ ఆవిర్భావ సభకు జరుగుతున్న ఏర్పాట్లు చివరి దశలో ఉన్నాయన్నారు.

## విశాఖే రాజధాని నో డౌట్..

విశాఖపట్నం, మార్చి 13 (మనం న్యూస్): విశాఖే రాజధానిగా పరిపాలన కొనసాగుతుందని వైసీపీ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా విశాఖకు షిఫ్ట్ అవుతున్నారు. ఈ మేరకు ఆయన గ్లోబల్ సమ్మిట్ వేదికగా ప్రకటించారు. రాజధానిగా విశాఖపట్నం ఖాయమని, పాలన సాగించడానికి అవసరమైన అన్ని వసతులు అక్కడ ఉన్నాయని వైఎస్సార్‌సీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఉగాది నుంచి విశాఖ కేంద్రంగా పాలన సాగుతుందన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఈ క్రమంలో సీదిరి అప్పలరాజు కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నం రాజధానిగా త్వరలోనే ఏర్పడుతుంది అని ఆయన అన్నారు. విశాఖ రాజధాని చేయాలని గొప్ప పాలసీ సీఎం జగన్ తీసుకువచ్చారని తెలిపారు. స్దానిక సంస్దలు, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి సీదిరి అప్పలరాజు.. విపక్ష పార్టీపై ఫైర్ అయ్యారు. ప్రతిపక్షం దొంగ దిబ్బతీయాలనే కులాల పేరుతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్దిగా ఇండిపెండెంట్‌ను బరిలో ఉంచారని అన్నారు. కులాలు ఎగదోసి, పార్టీల వెనుకుండి, అసమానతలు రెచ్చకొట్టడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని ఆరోపించారు. ఈ ఎన్నిలతో అయినా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్స్ వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్ది సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా ఉండాలని కోరారు. తమ కులం వారే బాగుపడాలని లక్ష్యంతో అమరావతి రాజధాని కావాలంటూ టీడీపీ కోర్టుకు వెళ్లిందని మండిపడ్డారు. చంద్రబాబు వైఖరిని గ్రాడ్యుయేట్స్ గ్రహించాలన్నారు. గెలవటానికి టిడిపి పోటీచేయటం లేదని, వైసీపీ అభ్యర్థిని ఓడించాలని కుమ్మక్కు రాజకీయాలకు తెరతీసారని ధ్వజమెత్తారు.రెండవ ప్రాధాన్యత విశయంలో ఇతరపార్టీలతో టిడిపి కమ్మక్కుఅయిందని మంత్రి అప్పలరాజు ఆరోపించారు. చంద్రబాబు ఎన్నికలు వస్తే నక్కజిత్తులు చేస్తారని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## ఎన్నికలు అపహాస్యమవుతున్నా చర్యలు తీసుకోరా?

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. దీనిపై రాజకీయపక్షాలు చేసే ఫిర్యాదులను ఎన్నికల అధికారులు సీరియస్గా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుపతిలో బోగస్ ఓట్లపై అభ్యంతరాలు తెలిపిన తెదేపా నేతలను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. మరోవైపు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి నిబంధనలు ఉల్లంఘిస్తున్నారంటూ ప్రకాశం జిల్లా ఎస్పీకి చంద్రబాబు ఫిర్యాదు చేశారు.

## పవన్ నాలుకకు నరం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

అధికారం వెళ్ళటానికి మారాలి?? తన లబ్ధి కోసం, ఆనందం, తృప్తి కోసం ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు పవన్ కళ్యాణ్‌కు. మా నాన్న కాపు, అమ్మ బలిజ అని కొత్తగా చెబుతున్నాడు. నోరు విప్పితే అబద్ధాలు. రాజకీయం కోసం ఎంతకైనా తెగిస్తాడు. నాకు కులం లేదంటాడు కాసేపు రెల్లి అంటాడు, కాపు అంటాడు. ప్రజాసేవ చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే నీకు కులంతో ఏంపని? అని పేర్ని నాని ప్రశ్నించారు. ప్రజా నాయకులకు కులంతో పని ఉండదు. హరిరామజోగయ్యకు పవన్ కళ్యాణ్ టోపీ పెట్టాడు. ప్రజలు అమాయకులు కాదు.. టోపీలు పెట్టించుకోవటానికి. 2024 మార్చి కల్లా పవన్ కళ్యాణ్, చంద్రబాబు ముసుగు బయటపెట్టక తప్పదు. ప్రతి కాపు నాకు ఓటు వేసి ఉంటే నేను ఓడిపోయే వాడిని కాదని పవన్ కళ్యాణ్ అనటం అతని దౌర్భాగ్యం. ఒక కులం ఓట్లతో గెలిచే వారు కుల నాయకుడు అవుతాడు, ప్రజా నాయకుడు కాదు. కమ్మవారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు కాపుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడు. రాజశేఖరరెడ్డి కుటుంబానికి, సీమ బలిజలకు విడదీయరాని అనుబంధం వుందన్నారు.

## నేటి నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సారించింది. మరోవైపు కీలక అంశాలపై అసెంబ్లీలో సీఎం జగన్ ప్రకటన చేయొచ్చని తెలుస్తోంది. నాలుగేళ్ల పాలనతో పాటు మూడు రాజధానులు, సంక్షేమం, వైజాగ్ గ్లోబల్ సమిట్ ముఖ్యమైన అంశాల ఎజెండాతో సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది.

## మంత్రి ఉష శ్రీచరణ్‌ను బర్తరఫ్ చేయాలి :సీపీఐ రామకృష్ణ

అనంతపురం, మార్చి 13 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా నేతలు దొంగ ఓట్లు వేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. అనంతపురం రూరల్ మండలం ఆకుతోటలపల్లి పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ వైకాపా నేతలు బోగస్ ఓట్లతో తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. వాలంటీర్ల ద్వారా ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేశారని ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద డబ్బు పంపిణీ చేస్తున్నారన్నారు. స్వయానా జిల్లా మంత్రి ఉష శ్రీచరణ్ ఓటుకు రూ.వెయ్యి పంపిణీ చేయాలని చెప్పారని.. దానికి సంబంధించిన వీడియో బయటకొచ్చిందని చెప్పారు. ఇప్పుడు ఆ వీడియో తనది కాదంటూ మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వీడియోలో తన మాటలు మార్ఫింగ్ చేశారంటున్న మంత్రి.. దాన్ని నిరూపించాలన్నారు. దీనిపై గవర్నర్ స్పందించి మంత్రిని బర్తరఫ్ చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## 'అదానీ'పై విచారణకు ప్రభుత్వ కమిటీ ఏమీ లేదు

(మొదటిపేజీ తరువాయి)

పంకజ్ చౌదరి తెలిపారు. స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. అలాగే అదానీ కంపెనీ ఇండోనేషియా నుంచి చేసుకుంటున్న బొగ్గు దిగుమతిపై కొనసాగుతున్న విచారణ ఇంకా ముగియలేదని వెల్లడించారు. లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సోమవారం రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. అదానీ గ్రూప్‌లోని తొమ్మిది నమోదిత సంస్థల మార్కెట్ విలువ 2023 జనవరి 24 నుంచి మార్చి 1 మధ్య 60 శాతం కుంగినట్లు మరో ప్రశ్నకు బదులిస్తూ పంకజ్ చౌదరి వెల్లడించారు. ఇన్వెస్టర్ల ప్రయోజనాలను కాపాడడంతో పాటు మార్కెట్లో స్థిరత్వం వచ్చేలా నియంత్రణా సంస్థ సెబీ చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. అవసరమైతే విచారణ కూడా జరిపే అధికారం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్‌పై దర్యాప్తు ప్రారంభించిందన్నారు. మరోవైపు అదానీ కంపెనీ దిగుమతి చేసుకుంటున్న విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పరికరాల వ్యవహారంపై డీఆర్ఐ జరిపిన విచారణ ముగిసిందని మంత్రి తెలిపారు. నివేదికను సంబంధించిన న్యాయ అధికారులకు సమర్పించినట్లు వెల్లడించారు. అలాగే అదానీ షేర్లలోని ఒడుదొడుకుల వల్ల స్థూలంగా మార్కెట్ వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడలేదని పేర్కొన్నారు. నిఫ్టీ 50 సూచీ గత రెండు నెలల వ్యవధిలో 4.9 శాతం కుంగినట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ ఆధీనంలోని ఎల్ఐసీకి అదానీ గ్రూప్ 2023 మార్చి 5 నాటికి రూ.6,182.64 కోట్ల రుణాలు బకాయి పడిందని పంకజ్ చౌదరి తెలిపారు. మరోవైపు అదానీ సంస్థలకు తాము ఎలాంటి రుణాలు ఇవ్వలేదని ఐదు ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు వెల్లడించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ బ్యాంకులు ఆయా కంపెనీల పనితీరు, ప్రాజెక్టుల అమలు, రిస్క్‌ను అంచనా వేసిన తర్వాతే రుణాలు మంజూరు చేశాయని తెలిపారు. అదానీ -హిండెన్‌బర్గ్ వ్యవహారంపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ఇటీవల నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్ షేర్ల పతనంతో సహా స్టాక్ మార్కెట్లలో రెగ్యులేటరీ అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే నేతృత్వం వహిస్తారు. కేంద్రం సమర్పించిన నిపుణల కమిటీ ప్రతిపాదనను తిరస్కరించిన సుప్రీం.. ఆ కమిటీని తామే నియమిస్తామని గత విచారణలో వెల్లడించింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కొనసాగిస్తున్న విచారణను రెండు నెలల్లో పూర్తి చేసి నివేదికను సీల్ కవర్లో సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## విచారణకు రావాల్సిందే..!

(మొదటిపేజీ తరువాయి)

విషయమై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించబోనని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను సుమోటోగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తీసుకుంది. ఈ నెల 15 తేదీన ఉదయం 11 గంటలకు బండి సంజయ్ విచారణకు రావాలని మహిళా కమిషన్ నోటీసులను జారీ చేసింది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీలో బండి సంజయ్ ఉన్నారు. మరి మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులపై ఆయన ఎలా స్పందిస్తారు అనేది ఉత్కంఠగా మారింది. బండి సంజయ్ మహిళా కమిషన్ ముందు హాజరవుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. మార్చి 15వ తేదీన రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. మహిళా కమిషన్ ముందు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా ఉమెన్స్ కమిషన్ హెచ్చరించింది.

## జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం



రామసముద్రం, మార్చి 13, మనం న్యూస్: మండల కేంద్రం రామస ముద్రంలో జనసేన మండలం ఉపాధ్య క్షుడు ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు చాక ల విశ్వనాథ్ మాట్లాడు తూ, మచిలీపట్నంలో రేపు జరగబోయే జనసేన 10వ ఆవిర్భావ సభ వేడుకలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది. అలాగే ఆయన మాటా డుతూ జనసేన ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



రామసముద్రం, మార్చి 13, మనం న్యూస్: రామసముద్రం మండలం లో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ స్టేషన్ ను మదనపల్లె డిఎస్పీ కేశప్ప, పుంగనూరు సి ఐ మురళీకృష్ణ, పర్యవేక్షణ చేశారు. పోలింగ్ కేంద్రం ముందు దుకాణాలు మూయించారు. పార్టీలకు అతీతంగా ఓటరును తప్పా ఎవ్వరిని పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించలేదు. నడవలేని వృద్ధులను సైతం పోలీసులు సాయంతో పోలింగ్ వద్దకు తీసుకెళ్ళారు తప్పా బంధువులను లోనికి అనుమతించలేదు. ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే పట్టభద్రుల బూత్ కు ఓటర్లు బారులు తీరారు.పట్టభద్రుల ఓటర్లు మొత్తం 1019 మందికిగాను 754 మంది( 73.9 శాతం ) ,ఉపాధ్యాయుల ఓటర్లు మొత్తం 20 మందికిగాను 18 మంది ( 90 శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సాలిడ్ వేస్ట్ ప్రోసెసింగ్ సెంటర్ నిర్మాణ పనులు పరిశీలించిన డిపిఓ రాజశేఖర్ రెడ్డి



చంద్రగిరి, మార్చి 13, మనం న్యూస్ : నరశింగాపురం లో సాలిడ్ వేస్ట్ ప్రోసెసింగ్ సెంటర్ ను డిపిఓ రాజశేఖర్ రెడ్డి నిర్మాణ పనులు పరిశీలించారు. సోమవారం ఇందులో భాగంగా మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని, త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. జగనన్న శాశ్వత భూరక్ష భూహక్కు రికార్డులను పరిశీలించారు. ఈ క్రమంలో ఈవోపీఆర్డి శశిరేఖ పనుల పురోగతిని వివరించారు. అదేవిధంగా గ్రామకంఠం మ్యాప్ ను పరిశీలించారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంచు రత్నం, బాలాజీ, గిరిధర్ పాల్గొన్నారు.

# ఘనంగా కవి శ్రీ మొల్ల మా శీబ పూజలు

బంగారుపాలెం/ పలమనేరు, మార్చి 13, మనం న్యూస్: పలమనేరు నియోజకవర్గం కంటావురు సమీపున సోమవారం మహాగణపతి నూతన ఆలయ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవం లో భాగముగా కుమ్మర కులస్తులు వారి ఆధ్వర్యంలో ఘనముగా కవి శ్రీ మొల్ల మాంబ వినాయక స్వామికి పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగముగా కవి శ్రీ మొల్ల మా శీ బ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహించారు. అమ్మవారికి మేళ తాళాలతో ప్రత్యేక పూజలు అభిషేకలతో పాటు కర్నూలుకు చెందిన కుమ్మర కులస్తుడు డైరెక్టర్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగముగా కుమ్మర కులస్తులు అన్ని





విధాల ముందు ఉండాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా కర్నూలుకు చెందిన కుమ్మరసంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తులు అన్ని విధాల ముందుండి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించి విధముగా చూడవే కుమ్మర కులస్తుల బాధ్యతని అన్నారు. అనంతరం కుమ్మర కులస్థ ఆలయ వంశపార ధర్మకర్త రాజేంద్ర మాట్లాడుతూ కుమ్మర వాళ్లు ప్రతి ఒక్కరూ ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించే విధముగా చూస్తామని అన్నారు. అంతకుముందు కుమ్మర సెక్రటరీ మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో మండలాల్లో గ్రామాల్లో ప్రతి ఒక్కరు కుమ్మర కులస్తులు అన్ని విధాల ముందు విధముగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హరి. బాలాజీ.

# ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలైన 4.94.4 శాతం

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలైనది 80.4 శాతం

బంగారుపాలెం, మార్చి 13, మనం న్యూస్ : ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికలు.94.4. శాతం పోలైనది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో80.4. శాతం పోలైనట్లు బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బెల్ రాజ్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించమని అన్నారు. అలాగే పోలీసు బలగం సీఐ. నరసింహారెడ్డి. ఎస్సు మల్లికార్జున్





రెడ్డి. పోలీసు సిబ్బంది. ఓటర్లు ఏ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఓటర్లు తమ ఓటును వారే వేసుకున్న విధంగా అధికారులు ముందుండి ఓటర్లకు ఏ ఇబ్బంది కలగకుండా అధికారులు ముందుండి ఓటు వేసే విధంగా చూశారు. బంగారుపాలెంలో ప్రభుత్వ హైస్కూల్ ఆవరణములో ఓటర్ల సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఓటర్లు పోలీస్ సిబ్బంది అధికారులు డిటి అనిల్ కుమార్. వీఆర్వోలు పునీతు. చంద్ర. ఆర్ ఐ. వీఆర్ఏలు. పలువురు పాల్గొన్నారు

# పులిచెర్లలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

కల్లూరు, మార్చి 13, మనం న్యూస్: పులిచెర్ల మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పోలింగ్ అధికారులు ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. ఉదయం నుంచి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తహశీల్దార్ అమర్ నాద్, ఎంపీడీఓ సుగుణమ్మ, ఎస్సు రవిప్రకాష్ రెడ్డి పర్యవేక్షించారు. పోలింగ్ ప్రాంతానికి 100 మీటర్ల వరకు ఓటర్లను మినహా ఇతరులను ఎవ్వరినీ పోలీసులు లోనికి అనుమతించ లేదు. వైసీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలింగ్ ప్రాంతానికి తరలివచ్చారు. ఇరు పార్టీల నాయకులు నిబంధనల మేరకు 100 మీటర్ల దూరంలో టెంట్లు వేసుకొని పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. పోలింగ్ సరళిని మండల స్థాయి అదికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. మండలంలో పట్టుబద్రుల ఓట్లు-1854, ఉపాధ్యాయుల ఓట్లర్లు-47 మంది ఉన్నారు.1854 మంది పట్టుబద్రుల ఓటర్లకు 1332 మంది తమ



ఓటు హక్కును వినియోగించుకోగా 72 శాతం ఓట్లు పోలయ్యాయి. 47 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 46 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 98 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో పోలీసులు గట్టిబందోబస్తు చర్యలు చేపట్టారు.

## మదనపల్లెలో ప్రశాంతంగా ముగిసిన

# తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలు

**-డీఎస్పీ కేశప్ప ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**

**- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు**

**- వైసిపి అభ్యర్థి గెలుపు కోసం**

**మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ ప్రచారం**

**- క్యూలో నిల్చుకొని ఓటు వేసిన పట్టభద్రుడు**

మదనపల్లి, మార్చి 13, మనం న్యూస్ ప్రతినిధి : తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి సోమవారం మదనపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగింది. మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి 6920 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలు సజావుగా సాగాయి. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మదనపల్లి డిఎస్పి కేశప్ప ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమీపంలో వైఎస్ఆర్సిపి, టిడిపి, బిజెపి, సిపిఐ, సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వి. మనూజా రెడ్డి తమ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పలువురు ప్రముఖులు హీరో నిల్చుని



తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.





## రాస్ మహిళా వాణి కార్యాలయం



శ్రీకాళహస్తి, మార్చి 13, మనం న్యూస్: శ్రీకాళహస్తి రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సంఘాల సభ్యలచే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ మహిళలు తమ పిల్లలను పెంచడంలో సమానత్వాన్ని అలవరుచుకోవాలని ,ఓర్పు తోను ఆర్థిక క్రమశిక్షణ తోను కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేసారు.ప్రతి సభ్యురాలు రుణాలను తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మరొక అతిథిగా పాల్గొన్న రాస్ పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా సభ్యులు ఆదాయవనరులను వినియోగించు కొని ఆర్థికంగా బలపరాలని తెలియజేసారు.అందుకు సభ్యులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. మరొక అతిథిగా పాల్గొన్న యూనియన్ బ్యాంకు సబ్ మేనేజర్ పరమేశ్వరి మాట్లాడుతూ బ్యాంకు ద్వారా మహిళలకు అందిస్తున్న రుణాలను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీ లకు సామూహిక సీమంతాలు ను నిర్వహించడం జరిగింది, అదేవిధంగా పేదలకు బియ్యం, పప్పు, వంట నూనె లను, చేతికర్రలను,బెడ్ షీట్స్ లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళలకు పసుపు, కుంకుమ,గాజులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ



పాకాల, మార్చి 13,మనం న్యూస్: పాకాల మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు తహశీల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం సాయంత్రం తహశీల్దార్ మీడియా తో మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రుల ఓటర్లు 2034 మంది అని, వాటిలో పోలైన ఓట్లు 1494 అని,ఓట్ల శాతం73.45% అన్నారు. ఉపాధ్యాయ ఓట్లు 77 అని,పోలైన ఓట్లు 67 అని,87% శాతం అని తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 13, మనం న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరుగుతున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎన్నిక లు డిప్యూటీ తాసిల్దార్ శివయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన డీఎస్పీ నాగ సుబ్బయ్య, సిఐ విక్రమ్, ఎస్సు మంజునాథ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నడుమున ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.. ఉపాధ్యాయ ఎన్నికలు 90 శాతం, పట్టభద్రులు ఎన్నికలు 80 పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## వి కోట మండలంలో 82.47 శాతం ఓట్లు నమోదు



వి కోట, మార్చి 13, మనం న్యూస్: నెల్లూరు-ప్రకాశం-చిత్తూరు నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వి కోట మండలంలో శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 93.28 శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి రిజ్వాన్ వల్లి తెలిపారు.మండలంలో గ్రాడ్యుయేట్ 1752 ఓట్లు ఉండగా వాటిలో 1445మంది పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 134 మందికి ఓటు ఉండగా 125 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణం లో వినియోగించుకున్నారు.

# కమనీయం ఖాద్రి నరసింహుడి రథోత్సవం

కదిరి మార్చి 13మనం న్యూస్: సత్యసాయి జిల్లా కదిరిలో కొలువైన ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవానికి భక్తులు పోటెత్తారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవారి బ్రహ్మ రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరువీధుల్లో భక్తులు స్వామి వారికి దవనం. మిరియాలు. కాయ కర్పూరాలు. సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవం సోమవారం భక్తజన సంద్రం నడుమ అంగరంగ వైభవంగా సాగింది. దేవేరులతో కలిసి కాద్రీశుడు రథంపై తరలివస్తుంటే భక్తులు జయ జయ ధ్వానాలు పలికారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కదిరి వీధులు కిక్కిరిసిపోయాయి. రథోత్సవానికి ఆంధ్ర .కర్ణాటక .తమిళనాడు .తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం ఎనిమిది గంటలకు ఉత్సవం ప్రారంభ సూచికగా రథాన్ని కదిలించారు. 8.25 గంటలకు రథోత్సవం మొదలైంది. తిరువీధుల్లో భక్తులు స్వామివారికి దవనం మిరియాలు కాయ కర్పూరాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. 10 గంటలకు చౌక్ వద్దకు చేరుకుంది.



అక్కడ ప్రత్యేక పూజలు మహా మంగళారతి నిర్వహించి రథాన్ని ముందుకు లాగారు.కుటాగుల. మూర్తి పల్లి. గజల్ రెడ్డిపల్లి. తదితర ప్రాంతాల భక్తులు తెడ్లు వేసి ముద్దులు తొక్కడంతో వేగంగా ముందుకు కదిలింది. శివాలయం వద్దకు 11 గంటలకు చేరుకోగానే వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుండి ఏటిగడ్డ ఆంజనేయస్వామి దేవాలయం. పడమర రాజగోపురం వద్దకు రథం చేరింది. గొల్ల మండపం వద్దకు 12 గంటలకు హిందూపురం క్రాస్ కు చేరుకుంది. అక్కడ కొద్దిసేపు యువభక్తులు కోలాహలం చేశారు. కదిరి రథోత్సవానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి. మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

అత్తర్ చాంద్ బాషా .ఎంఎస్ పార్థసారథి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి. వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల హరిప్రసాద్. ఆలయ కమిటీ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ. ఆలయ సహాయ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్. మరియు ఆలయ పాలకమండలి సభ్యులు. వైఎస్ఆర్సిపి లీగల్ సేల్ అడ్వైజర్ లింగాల లోకేశ్వర్ రెడ్డి. సిపిఐ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు వేమయ్య యాదవ్. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఆశేష భక్తజనం వీరికి పలువురు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించిన సింగనమల మండల నాయకులు



సింగనమల (మనం న్యూస్ )పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా శింగనమల నియోజకవర్గం సింగనమల మండలం పోలింగ్ కేంద్రాము 138 వద్ద స్థానిక తెదేపా నాయకులతో కలసి ఓటింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి గంజే నాగరాజు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి డేగలకృష్ణమూర్తి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతీనాయుడు మండల కన్వీనర్ గుత్తాఆదినారాయణపెద్దనాగాముని చితంబరి మాసుల చంద్రమోహన్ నాగరాజు చిక్కెల్ల చంద్రాయుడులోలూరు నారాయణస్వామి రహంతుల్లా గుర్రం లక్ష్మీనారాయణ బ్యాల్ల నాగేంద్ర కొయ్యగూరపెద్దన్న తరిమెల చిరంజీవిచిన్న పెద్దన్న మొండిపోగుల ఎర్రిస్వామి డాల్ విరనారాయణ సుదర్శన్ నాయక్ నారాయణస్వామి శశినాయుడు చిట్టీ తదితరులు పాల్గొన్నారు

## పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు



శింగనమల (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి శింగనమల నియోజకవర్గద్వీసభ్యకమీటిసభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అలంనరసానాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శింగనమల మండలం పోలింగ్ బూత్ 138 శింగనమల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పోలింగ్ కేంద్రానికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వస్తున్న ఓటర్లకు ఓటర్ స్లిప్ అందిస్తూ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి 1 ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తెలుగుయువత అలాగే శింగనమల మండల కేంద్రంలో పోలింగ్ బూత్ 138 నందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి విచ్చేసిన పట్టభద్రులకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గాలి అక్రమాలపై అమిత్‌షాకు ఫిర్యాదు చేస్తా

బళ్ళారి, మార్చి13, మనం ప్రతినిధి మాజీమంత్రి, కె ఆర్ పి ఈ పార్టీ వ్యవస్థాపకుడు గాలి జనార్ధన్ రెడ్డి అక్రమాలపై, భూ కుంభకోణాలపై త్వరలో తాను కేంద్ర గృహ మంత్రి, అమిత్ షా ను కలిసి ఫిర్యాదు చేస్తానని, సిటీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అనిల్ లాడ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తమ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార బలంతో, ధన బలంతో మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. టీబి శాంటోరియం వద్ద, 150 ఎకరాల భూమిని, అలాగే ఆవంబవి ప్రాంతంలో నడాఫ్ లకుచెందిన 100 ఎకరాల భూమిని భూమిని బలవంతంగా ఆక్రమించుకున్నార న్నారు. రాష్ట్రంలో బిజెపి



అధికారంలో ఉండటం, అక్రమ మైనింగ్ కార్యకలాపాల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ సంపాదన ధనం వీరి అరాచకాలకు, అడ్డు లేకుండా పోయిందన్నారు. పేద మధ్యమ తరగతి వర్గాల ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. వీరికి ప్రభుత్వం సపోర్ట్ ఉండడం వల్ల నాటి అధికారులు మౌన పాత్ర పోషించాల్సి వచ్చింది అన్నారు. బళ్లారి ప్రాంతంలో రెడ్డి సోదరుల వల్ల జరిగిన అన్నాయాలను అమిత్ షాక్ వివరిస్తాను అన్నారు. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోయినా పార్టీలో కొనసాగుతా. అధిష్టానం తనకు ఈసారి విధా నసభ ఎన్నికల్లో, టికెట్ కేటాయించకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తాను బళ్ళారి లో ఎన్నో కష్టాలు పడిన విషయం పార్టీ పెద్దలకు తెలుసని, టికెట్ తప్పిన ఎమ్మెల్సీ ఎంపిక లోఅవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీని కలిసి కోరుతానన్నారు.

## అమరాపురంలో ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



అమరాపురం,మార్చి 13,మనంన్యూస్: మండలకేంద్రమైన అమరాపుర ంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ ప్రశాంతంగా ముగిసింది.పాటభద్రులు మొత్తం ఓట్లు 1145, వాటిలో 794 ఓట్లు పోల్ కాగా 70శాతం పోలింగ్ జరిగింది,అదేవిదంగా ఉపాధ్యా ఎమ్మెల్సీ ఓట్లు 49కి గాను 47మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కోవడంతో 95.91శాతం పోలింగ్ జరిగినట్లు స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్,ఎస్ఐ వెంకటేశ్వరులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన అమరాపురంలో సోమవారం జరిగిన పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు తనవంతు బాధ్యతగా సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు,ప్రజాప్రతినిధులకు,ఎన్నికల సిబ్బందికి,పట్టభద్రులు, ఉపాధ్యాయులకు,అన్నివర్గాల ప్రజలకు పేరుపేరున వారు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా మడకశిరలో ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం

మడకశిర,మార్చి 13,మనంన్యూస్:ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్‌దినోత్సవ వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ అస్పత్రిలో ఘనంగా నిర్వహించారు.అనంతరం చేపట్టిన రక్తదాన శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్లు,ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొని రక్తదానం చేసారు.ఈ సందర్భంగా అస్పత్రి సూపరిండెం ట్ ఎన్.విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో రకాల వ్యాధుల తో బాధపడుతూ మానవ శరీరంలోని రక్తంలో ఎలాంటి రోగంఉందని రక్త పరీక్షలతో నిజనిర్ధారణ చేసే ల్యాబ్ టెక్నీషియన్స్ లకు ఆమె తో లుత పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి తనవంతు బాధ్యతగా రక్తదానం చేసిన దాతలందరిని ఆమె మనస్ఫూర్తిగా అభినం దించారు.రక్తదానం గురించి వాటి విలువ తదితర వాటిపై ఆమె స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ వైద్యశాల డాక్టర్ శశిరేఖ,మడకశిర నియోజకవర్గంలోని ప్రభుత్వ అస్పత్రులలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ లు,స్థానిక అస్పత్రి అధికారులు,సిబ్బంది, తదితరులు,రక్త దాతలు, ప్రజలు పాల్గొన్నారు.



## అనంతలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..



అనంతపురం. మార్చి 13 మనం న్యూస్ బ్యూరోకడప-అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు అనంతపురము జిల్లాలో సోమవారం ప్రశాంతంగా జరిగాయి.సాయంత్రం 04 గంటల వరకు పట్టభద్రుల విభాగంలో 67.13శాతం పోలింగ్ జరిగింది. అదేవిదంగా ఉపాధ్యాయ విభాగంలో 87.31శాతం పోలింగ్ జరిగింది.కాగా ఎన్నికల ఆర్ ఓ, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ ప్రక్రియను వెబ్ క్యాస్టింగ్ ద్వారా పరిశీలించారు. అంతేకాక నగరంలోని నెహ్రూ మునిసిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పోలా భాస్కర్, హరి జవహర్ లాల్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఆర్ డి ఓ మధుసూదన్ లు పాల్గొన్నారు. మరో వైపు జిల్లా ఎస్.పి. పక్కీరప్ప కాగినెల్లి నగరంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద గల బందోబస్తును పరిశీలించారు. ఓటర్ల స్లిప్పులు తనిఖీ చేశారు.

## లేపాక్షిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ**



లేపాక్షి మార్చి 13 మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పెనుకొండ డియస్పీ యశ్వంత్ పరిశీలించారు. పోలింగ్ ఎలా జరుగుతుందని, ఏవైనా అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశాలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లను తప్ప ఇతరులను పోలింగ్ కేంద్రాల్లోకి ఎవరినీ అనుమతించరాదని ఎస్ఐ మునీర్ అహ్మద్ కు సూచించారు. ఓటు వినియోగించుకోవడానికి ఓటర్లకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు.కాగా లేపాక్షి ఎస్ ఐ మునీర్ అహ్మద్,సిబ్బంది ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేయడం తో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

బ్రహ్మసముద్రం మార్చ్.13.(మనం న్యూస్)బ్రహ్మసముద్రం మండల కేంద్రము లోనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎం ఎల్ సి.పట్టభద్రుల పోలింగ్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగిశాయి.పట్టభద్రుల ఓటింగ్ పురుషులు 430. స్త్రీ లు.117.మంది ఓటుహక్కు నిర్వహించుకున్నారు,మొత్తం.547 మంది తమ ఓటహక్కును వినియోగించారు.84.28.%అదేవిధంగా ఉపద్యాయుల పోలింగ్ కేంద్రం83 నందు 17.మందికి గాను.14.మంది పురుషులు 01మహిళా మొత్తం 15.పోల్ య్యాయి88.23%శయంపోల్ ఐ నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (తహసిల్దార్) బాలకిషన్ తెలియ చేశాడు.మొత్తంమీద మీద ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా



బ్రహ్మ సముద్రం యస్ ఐ పరుశురాముడు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వంద శాతం ఓటుహక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు



లేపాక్షి మార్చి 13 మనం న్యూస్: లేపాక్షి మండల కేంద్రం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా పట్టభద్రులు 566 మందికి గాను 416 మంది మొత్తంగా 73.50 శాతం ఓటర్లు తమ ఓటుహక్కు ను వినియోగించుకున్నారు.వీరిలో పురుషులు 305 కాగా 111మంది స్త్రీలు ఉన్నారు.మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు 35 కి గాను 35 మంది మొత్తంగా 100 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఇందులో పురుషులు 25 మంది కాగా 10 మంది స్త్రీలు ఉన్నారు అని లేపాక్షి తహశీల్దార్ కె.బాబు తెలిపారు.

## ఓబుళాపురం వద్ద రోడ్డు ప్రమాదం

డి.హీరేహాల్ మనం న్యూస్ మండల పరిధిలోని ఓబుళపురం వద్ద జాతీయ ప్రధాన రహదారిలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన లో మొత్తం 20 మంది కూలీలు ఉండగా అందులో 13 మంది స్వల్ప గాయాలపాలవ్వగా మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారని సమాచారం.వీరిని మెరుగైనచికిత్స నిమిత్తం కర్ణాటక రాష్ట్రం బళ్లారికి తరలించినట్టు స్థానిక హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.అక్కడి వారు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం కు చెందిన పై కనుమ, మల్లాపుర గ్రామానికి చెందిన కూలీలు వారు రోజులాగానే ఉపాధి కొరకు శంకరబండ గ్రామానికి వెళ్లి పనులు ముగించుకుని తిరిగి వస్తున్న సమయం లో కూలీల ఆటోఅటుగా వస్తున్న కూల్ డ్రింక్ ఆటో అదుపు తప్పి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అక్కడి వారి తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అగలిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

అగలి మార్చి 13 మనం న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టిష్ట పోలీస్ బందోబస్తు మధ్య పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం అగలిలో ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రం 218లో 456 మంది పట్టభద్ర ఓటర్లు ఉండగా387 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం 106 లో ఉపాధ్యాయ ఓటర్లు ఇద్దరు ఉండగా ఇద్దరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహ సిల్దార్ జిలాని తెలిపారు. ఈ క్రమంలో పట్టబద్రులు 84.86 శాతం, ఉపాధ్యాయులు 100 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు ప్రతాప్ నాయక్, సురేష్ నాయక్, మల్లికార్జున, ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర సర్కిల్ ఇన్స్ పెక్టరు సురేష్ బాబు అ గ లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఓటరు లోపలికి వెళ్లే ముందు అతని వద్ద ఓటరు స్లిప్పు, ఐడి కార్డు తప్ప,సెల్ ఫోనులు, అగ్గిపెట్టె, వాటర్ బాటిళ్లు, పెన్నులు తదితర వస్తువులను అనుమతించరాదని ఎన్నికల సిబ్బందికి సిఐ సూచించారు. 100 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా ప్రజలు ఉండకూడదు అన్నారు. సెక్షన్ 144 అమలులో ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## డి.హీరేహాల్ కేజీబీవిలో ఘనంగా సరస్వతి పూజ



డి. హి రే హాల్ మనం న్యూస్ మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా ప్రభుత్వ పాఠశా ల యందు ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు దృష్ట్యా ముందుగా శ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం పాఠశాల ఆవరణంలో సరస్వతి చిత్రపటానికి సాంప్రదా య బద్ధంగా పూజా కార్యక్రమాలు పూలమాలవేసి పంచామృతాలతో పూజా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో సరస్వతి పూజ లో విద్యార్థులు నృత్యాలు పాటలు తో అలరించి అంగరంగ వైభవంగా సరస్వతి పూజ ను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిపురం మండలంలో

# పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రశాతం

**-ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ 87.31 శాతం నమోదు**

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామకుప్పం మండలంలో అత్యధికంగా 95% పోలింగ్ నమోదు**



శాంతి పురం, మార్చి 13, మనం న్యూస్: తూర్పు రాయలసీమ ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సరళి మధ్యాహ్నం 3:00 పైన ఊపందుకుంది మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు కుప్పంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ శాతం ఒక దశలో 91 శాతానికి వెళ్ళింది కాగా కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సర్వే ఇలా ఉంది.కుప్పం నియోజకవర్గంలో 457 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 399 మాత్రమే ఓటు వేశారు.అందులో పురుష ఉపాధ్యాయులు 264 మంది మహిళా ఉపాధ్యాయులు 135 మంది ఉన్నారు. మండలాల వారీగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సర్వే ఇలా ఉంది శాంతిపురంలో 67 ఓటర్లలో 51 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 36 మంది పురుష 15 మంది మహిళా ఉపాధ్యాయ ఓటర్లున్నారు. ఎన్నికల ప్రక్రియ నాలుగు గంటలకు ముగిసిన అనంతరం శాంతిపురంలో 76. 12 శాతం పోలింగ్ నమోదయింది. రామకుప్పం మండలంలో 42 ఓట్లకు గాను 35 మంది పురుష 5 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు నియోజకవర్గ మొత్తంగా చూస్తే రామకుప్పం లో అత్యధిక పోలింగ్ శాతం నమోదయింది. గుడిపల్లి మండలంలో 72 ఓట్లకు గాను 56 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో 46 మంది పురుష ఉపాధ్యాయులు పదిమంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక కుప్పంలో 276 ఓటర్లకు గాను 252 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 147 మంది పురుష 105 మంది



మహిళా ఉపాధ్యా యులున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గంలో మండలానికి ఒకటి చొప్పున 4 మండలాలలో నాలుగు పోలింగ్ బూత్ లోను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా తూర్పు రాయలసీమ జిల్లాలైన నెల్లూరు ప్రకాశం చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధికంగా కుప్పం ప్రభుత్వ బాలుర పాఠశాలలో 88.38 శాతం పోలింగ్ నమోదయింది. ఇదిలా ఉండగా నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రుల ఎన్నికలకు తొమ్మిది పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయగా అందులో శాంతిపురంలో రెండు రామకుప్పంలో రెండు గుడిపల్లి ఒకటి కుప్పంలో నాలుగు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. కాగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గ స్థాయిలో మొత్తం 13 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సోమవారం జరిగిన పోలింగ్ సరళి ఇలా ఉంది. కుప్పం నియోజకవర్గంలో 7054 పట్టభద్రుల ఓట్లకు గాను5853 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 4,133 మంది పురుష 1720 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. శాంతిపురంలోని రెండు పట్టభద్రుల పోలింగ్ బూత్ లలో 1353 ఓట్లకు గాను 1128 ఓట్ల పోలయ్యాయి అందులో 848 పురుష 280 మహిళా ఓటర్లు ఉన్నారు. రామకుప్పంలో 1420 ఓట్లకు గాను 119 ఓట్లు పోలయ్యాయి అందులో 937 పురుష 362 మహిళా ఓటర్లు ఉన్నారు గుడిపల్లిలో ఒకే పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయగా అందులో1057 ఓట్లకు గాను 766 ఓట్లు పోలయ్యాయి అందులో 572 పురుష 194 మహిళా ఓటర్లు ఉన్నారు ఇక కుప్పంలోని నాలుగు పోలింగ్ బూత్లలో మొదటి పోలింగ్ బూత్ లో 928 ఓటర్లు ఉండగా 780 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 418 పురుష 362 మహిళా ఓటర్లు ఉన్నారు. రెండవ పోలింగ్ బూత్ లో 884 ఓటర్లు ఉండగా 730 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 429 మంది పురుష 301 మంది మహిళా ఓటర్లు ఉన్నారు మూడో పోలింగ్ బూత్ లో 741 ఓటర్లు ఉండగా 657 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 500 మంది పురుష 157 మంది మహిళా ఓటర్లు ఉన్నారు ఈ పోలింగ్ బూత్ లో అత్యధికంగా 88.6% పోలింగ్ నమోదయింది ఇక నాలుగవ బూత్ లో 671 మంది ఓటర్లకు గాను 593 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అందులో 429 మంది పురుష 164 మంది మహిళా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ నాయకులు సాయి లోకేష్




మదనపల్లి, మార్చి 13, మనం న్యూస్ ప్రతినిధి: బిజెపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు సాయి లోకేష్ కుమార్ తన ఓటును కడప జిల్లాలో వినియోగించుకున్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికకు సంబంధించి పట్టభద్రుడైనా సాయి లోకేష్ కుమార్ సోమవారం కడప పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పాలనను దృష్టిలో ఉంచుకొని బిజెపి తరపున పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించడం ఖాయమని తెలిపారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం తాను రెండు నెలలుగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు.

### రామకుప్పంలో ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు



రామకుప్పం, మార్చి 13,మనం న్యూస్ : రామకుప్పం పోలింగ్ భూత్ లో సోమవారం జరిగిన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కట్టుదిట్టమైన బందోబస్తుతో సాఫీగా జరిగింది ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొత్తం 42 ఓటర్లకు గాను 40 ఓట్లు పోలింగ్ తో 95%శాతం అయింది పట్టభద్రుల ఎమ్మెల్సీకి మొత్తం 1420 ఓట్లుకుగాను 1199 ఓట్లు పోలింగ్ తో 84.5%శాతం జరిగిందని అధికార్లు వెల్లడించారు అటు తెలుగుదేశం పార్టీ ఓటర్లకు ఓటుకి 500 నుండి 1000 రూపాయలు బిర్యాని ప్యాకెట్ పంపిణి చేశారు వై. ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఓటుకి 1000 నుండి 2000వేలు మరియు బిర్యాని ప్యాకేట్ పంపిణి చేశారు విద్యావంతులుగా కొందరు ఓటర్లు మాత్రం డబ్బులు తీసుకోవడానికి నిరాకరించారని తెలిసింది మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక ఓటరు పోలింగ్ భూత్ లో ఓటువేసిన తరువాత బ్యాలెట్ పేపర్ ని తన మొబైల్ ఫోన్ ద్వారా ఫోటో తీయడంతో అధికార్లు నిరాకరించడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీయడంతో అక్కడే ఎన్నికల పరివేక్షణలో ఉన్న కుప్పం గ్రామీణ సి. ఐ మహ్మద్ రియాజ్ అహ్మద్ ఎస్. ఐ బి. కృష్ణయ్య మొబైల్ ఫోన్లు లోనికి అనుమతి లేదని సర్ది చెప్పారు ఎన్నికల అనంతరం అధికార్లు బ్యాలెట్ బాక్స్ లను భారీపోలీసు బందోబస్తుతో చిత్తూరు కంట్రోల్ రూంకి తరలించారు

# ఎన్నికలు చాలా సజావుగా జరిగాయి

### అజయ్ కుమార్

తిరుపతి, మార్చి 13, మనం న్యూస్ : ఎన్నికల నియమావలి ప్రకారం ఎన్నికలు చాలా సజావుగా జరుగుతున్నాయని వైఎస్ఆర్ సిపి తిరుపతి జిల్లా యూత్ అధ్యక్షులు అజయ్ కుమార్ అన్నారు . ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ తమ యొక్క కర్తవ్యం బాధ్యతను త్రికరణ శుద్ధితో నిర్వహించడం వలన ఈరోజు ఎన్నికలు ఇంత ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకండా ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో జరిగాయన్నారు. టిడిపి నాయకులు దొంగ ఓట్లు ఉన్నాయని ఎస్పీకి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ,ఇప్పుడు దొంగ ఓట్లు ఏమన్నా పడుతున్నాయా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం గా టిడిపి పార్టీది దింపుడు గల్లం ఆశ ,అదే విధంగా ఉందని చనిపోయిన వాళ్ళ దగ్గర లేవమంటే లేయిఅంటే ఎలా లేస్తారు అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ పరిస్థితి గాని ఇతర ప్రతిపక్ష పార్టీలు పరిస్థితి గాని ఎక్కడ ఓడిపోతామో అన్న భయంతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు ,తప్ప ఇంకేమి గాని లేదని ,ఎస్ జి ఎస్ కాలేజీ వద్ద వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపిస్తున్నారు. అయినా ఎస్పీకి నిజంగా కంప్లైంట్ ఇచ్చి ఉంటే సంబంధిత అధికారి ఏ రకమైన చర్యలు తీసుకోవాలని వాళ్ళు తీసుకుంటారు. టిడిపి వాళ్లు ఓటర్ ఇన్వాల్వ్మెంట్ చేసుకోకుండా ఆ సమయాన్ని వృధా చేసుకుని ,ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెసపార్టీ పద్ధతి ప్రకారం ఎన్నికల ర్వహించుటకు తమ శ్రేణులను సమాయుక్తం చేసి డిగ్రీ చదివిన వారిని ఓటర్లను నమోదు చేస్తే , వైసిపి ఓట్లన్నీ ఒకే దగ్గర ఉన్నాయని దొంగ ఓట్లు అని అంటే ఎలా, గతంలో వాళ్ళ అధికారంలో ఉండగా సృష్టించిన దొంగ ఓట్లను మా పైకి నింధమోపుతున్నారని అన్నారు . సిపిఎం సిపిఐ పార్టీ అంటేనే అబ్జెక్షన్ అని ప్రజాస్వామ్య సమస్యలు తీర్చినా అబ్జెక్షన్, పేదలకు సంక్షేమాలు చేసినా అబ్జెక్షన్ , పేదవాలుకు కడుపు నింపినా అబ్జెక్షన్నే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి ఆపోజిట్ గా వాళ్ళు వ్యవహరిస్తారు. సిపిఎం పార్టీకి సిపిఐ పార్టీకి మరొక పర్యాయపదం అంటే అబ్జెక్షన్ కొత్తగా ఏముంది అనిఎద్దేవా చేశారు.




### ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**ఓటు హక్కును వినియోగించుకున్న**

**1009 మంది పట్టభద్రులు-26 మంది ఉపాధ్యాయులు**




తిరుపతి, మార్చి 13, మనం న్యూస్: తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలో ని కమ్మ కంద్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పట్టబద్రులు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. తిరుపతి జిల్లా పరిధిలో రామచంద్రాపురం పోలింగ్ కేంద్రం ను పోలీస్ అధికారులు సమస్యాత్మకమైన కేంద్రంగా గుర్తించారు. కానీ స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థ వంతమైన సేవలను పోలీసులు అందజేయడంతో ఓటర్లు స్వేచ్ఛాయితంగా 1302 ఓట్లు గాను 1009 మంది పట్టభద్రులు.(79/) ఉపాధ్యాయలు 27 ఓట్లు గాను 26 మంది (96/) ఓటు హక్కును వినియోగించుకున్నారు. కానీ రామచంద్రపురం లో ఎన్నడూ జరగని విధంగా చాలా ప్రశాంత వా తావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడంలో పోలీసులదే కీలక పాత్ర..... అన్ని రాజకీయ పార్టీ నాయకులు. పట్టభద్రులు. ఉపాధ్యాయులు . పోలీసుల సమర్ధనీయమైన సేవలను శభాష్ అన్నారు.

# అతి వైభవంగా పుష్ప పల్లకిపై శ్రీ కోదండరామస్వామి

శాంతిపురం, మార్చి 13, మనం న్యూస్: శాంతిపురం మండలం లోని రాళ్ళబూదుగూరు లో వెలిసిన శ్రీ కోదండరామస్వాముల వారి వార్షిక బ్రహ్మోత్సవముల లో భాగంగా 13 వ తేదీ న పుష్ప పల్లకి పై శ్రీ కోదండరామ స్వామి పాంచరాత్ర ఆగమశాస్త్ర రీతిగా దేవాలయ వంశపారంపర్య ఆగమ శాస్త్ర నిపుణ అర్చకుల చే విశేష అలంకారంలో రాళ్ళబూదుగూరు గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలలోఈ రోజు శ్రీ పుష్ప పల్లక్కి అంగరంగ వైభోగంగా నిర్వహించబడింది.ఈ ఉత్సవంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, అన్నదానం, నయ్యండి, బాణవేడుకలు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు ఉభయ దారులుగా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రెస్కో చైర్మన్ సెందిల్, కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్, మండల కన్వీనర్ మురుగేష్ మల్లానూరు, జడ్పిటిసి శ్రీనివా





సులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మండల కన్వీనర్ బులెట్ దండపాని, అర్చనా గ్రానైట్స్, హిల్ స్టోన్ గ్రానైట్స్, ఎ అండ్ ఎన్ కో గ్రానైట్స్, జి మురుగన్ కే జి ఎఫ్, సి ఎన్ చెంగారెడ్డి, ఆర్ఏఎన్ వేణు, సి పి రాజన్న శెట్టి కే జి ఎఫ్, రాజప్ప బండతిప్పనపల్లి, శెట్టిగానికురుకూరు గొల్లపల్లి గ్రామస్తుల చే పచ్చిగెరిగ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది బందోబస్తు కల్పించారు. వేల సంఖ్య లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు స్వామివారి దర్శనం కల్పించారు.

# ప్రశ్నాపత్రాల లీకేజీలో మరో ట్విస్ట్..

- ఆ రెండు పేపర్లు మాత్రమే కాదు..!
- అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష పత్రం సైతం లీక్
- విచారణలో గుర్తించిన పోలీసులు
- 11 మంది నిందితుల అరెస్ట్



హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో మరో కీలక విషయం బయటపడింది. టౌన్ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్, వెటర్నరీ అసిస్టెంట్ పరీక్ష ప్రశ్నపత్రాలు మాత్రమే కాకుండా మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష పత్రం కూడా లీకైనట్లు పోలీసులు గుర్తించారు.పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నాపత్రం లీకైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 11 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. టీఎస్పీఎస్సీ ఉద్యోగి ప్రవీణ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్‌తో పాటు పేపర్ లీకేజీ సూత్రధారి రేణుక, ఆమె భర్త, సోదరుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం కొనుగోలు చేసిన ముగ్గురు అభ్యర్థులను అరెస్టు చేశారు. ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే కోణంలో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. పరీక్ష పత్రాల లీకేజీ నేపథ్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షను టీఎస్పీఎస్సీ రద్దు చేసే యోచనలో కనిపిస్తోంది.ప్రశ్నాపత్రం లీకేజీ వివరాలను పోలీసులు మీడియాకు వివరించారు. ''మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందంటూ ఈ నెల 11న టీఎస్పీఎస్సీ నుంచి మాకు ఫిర్యాదు వచ్చింది. ఈ వ్యవహారంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా పని చేస్తున్న ప్రవీణ్ ప్రధాన నిందితుడు. అతడితో కలిసి మరో ఔట్సోర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ కలిసి ప్రశ్నాపత్రాలు లీక్ చేశారు. కంప్యూటర్లలోని ప్రశ్నాపత్రాలను ప్రవీణ్ తన పెన్డ్రైవ్లోకి కాపీ చేసుకున్నాడు. రేణుక అనే మహిళ ద్వారా ఇద్దరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు లీక్ చేశారు. దీని కోసం వారి నుంచి రూ.13.5 లక్షలు తీసుకున్నారు'' అని పోలీసులు వివరించారు. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్, వెటర్నరీ అసిస్టెంట్ పరీక్ష ప్రశ్నపత్రాలను కమిషన్ ఇటీవల సిద్ధం చేసింది. ఇవన్నీ డిజిటల్ ఫార్మాట్‌లో కమిషన్ కార్యాలయంలోని ఒకరిద్దరు అధికారుల కంప్యూటర్లలో ఉంటాయి. వాటికి యూజర్‌ఐడీ, పాస్వర్డులు ఉంటాయి. ఇతరులు తెరిచే అవకాశం లేదు. కానీ, కార్యదర్శి పీఏ కావడంతో ప్రవీణ్‌కు వీటి గురించి కొంత సమాచారం తెలిసే అవకాశం ఉంది. కమిషన్‌లో ఇటీవల కంప్యూటర్లన్నీ అప్గ్రేడ్ చేశారు. ఆ సమయంలో కాన్ఫిడెన్షియల్ సెక్షన్ యూజర్‌ఐడీ, పాస్‌వర్డ్‌ను టీఎస్పీఎస్సీలో పనిచేస్తున్న టీఎస్టీఎస్ పొరుగుసేవల ఉద్యోగి ఒకరు తస్కరించినట్లు అనుమానిస్తున్నారు. టీఎస్టీఎస్ పొరుగుసేవల ఉద్యోగి, సిస్టమ్ అనలిస్టు రాజశేఖర్ సాయంతో కార్యదర్శి సెక్షన్‌లోని కంప్యూటర్ ద్వారా లాగిన్ అయిన ప్రవీణ్ ప్రశ్నపత్రాల్లోని సమాచారాన్ని సేకరించి.. వాట్సప్ ద్వారా ఉపాధ్యాయినికి చేరవేశాడు. తాజాగా అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష కూడా లీకైందని పోలీసులు తేల్చడంతో టీఎస్పీఎస్సీ పరీక్షల వ్యవహారంలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నిర్వహించిన పోలింగ్ ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఆ సమయానికి క్యూలైన్లలో ఉన్నవారంతా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగినట్లు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు 75శాతం ఓటింగ్ నమోదైనట్లు వెల్లడించిన అధికారులు సాయంత్రం 4 గంటల వరకు దాదాపు 90శాతం పోలింగ్ నమోదైనట్లు చెబుతున్నారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. మధ్యాహ్నం 2 గంటల వరకు మహబూబ్నగర్ జిల్లాలో 64 శాతం, నాగర్ కర్నూల్ జిల్లాలో 81శాతం, వనపర్తిలో 74 శాతం, గద్వాల్లో 88 శాతం, నారాయణ్‌పేట్‌లో 81 శాతం, రంగారెడ్డిలో 65 శాతం, వికారాబాద్ జిల్లాలో 79, మేడ్చల్ మల్కాజిగిరి 68, హైదరాబాద్‌లో 68 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు సరాసరి 75శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అయితే సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ శాతం పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ఇంకా వెల్లడించలేదు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులకు సరూర్నగర్లోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్లో భద్రపరుస్తారు. ఈ నెల 16న ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రక్రియ జరగనుంది.

## బీఆర్ఎస్ ఆందోళనతో హోరెత్తిన పార్లమెంట్

సభ్యుల నిరసన గళంతో ఉభయ సభలు వాయిదా

ఉభయ సభలను కుదిపేసిన బీఆర్ఎస్ ఎంపీల ఆందోళన

పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందు ఎంపీల ధర్నా



**ఖమ్మం, మార్చి 13 (మనం బ్యూరో): పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ వైఖరి పట్ల బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదానీ - హిండెన్ బర్గ్ అంశంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు, పెరిగిపోతున్న ధరలు, పడిపోతున్న రూపాయి విలువ, నిరుద్యోగం, తదితర అంశాలపై పార్టీ ఎంపీలు చర్చకు పట్టుబడుతూ విపక్షాలతో కలిసి సోమవారం పార్లమెంట్లో ఆందోళనలకు దిగడంతో ఉభయ సభలను కుదిపేసింది. ఈ సందర్భంగా ఎంపీలు చేసిన నినాదాలతో ఉభయ సభలు మార్మోగాయి. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులపైనా తక్షణమే ఉభయ సభల్లో చర్చించాలని, ఆదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు.**

బీఆర్ఎస్, విపక్ష ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. రెండో విడత పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థల దాడులు, అదానీ వ్యవహారంపై వెంటనే ఉభయ ఉభయ సభల్లో చర్చించాలంటూ బీఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టారు. ఈ విషయమై లోక్ సభలో పార్టీ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. అయినా కేంద్రం పట్టించుకోకపోవడంతో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ సభను స్తంభింపజేయడంతో సభలను తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సభలు సమావేశం కాగానే మళ్ళీ ఎంపీలు ఆందోళనకు దిగడంతో ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి.కేంద్రం చెప్పు చేతల్లో దర్యాప్తు సంస్థలు : నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీలు, విపక్షాల ఎంపీలతో కలసి పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందుకు చేరుకుని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులు చేతబట్టుకుని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం కావాలనే పార్లమెంట్లో చర్చకు అనుమతించకుండా తప్పించుకుంటుందని అన్నారు. వాయిదా తీర్మానాలను తోసిపుచ్చుతుందన్నారు. అయినా సరే మళ్ళీ వాయిదా తీర్మానాలను ఇస్తామని నామ స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చిందని ప్రశ్నించారు. ప్రధానంగా కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరు పట్ల దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు, చర్చ జరుగుతోందని, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించడం లేదని, కేంద్రం చెప్పు చేతల్లో నడుస్తున్నాయని అన్నారు. లేని కేసుల్లో ఇరికించి, దర్యాప్తు పేరుతో ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయంపై ఎంపీల వాదనను పార్లమెంట్లో వినిపించేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున దుర్వినియోగం చేస్తుందని ధ్వజమెత్తారు.మోదీ సమాధానం చెప్పేంత వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని నామ స్పష్టం చేశారు. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం కూనీ అవుతుందని నామ మండిపడ్డారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



నిజామాబాద్, మార్చి 13 (మనం ప్రతినిధి): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి, ఎర్రగట్ల, ఉప్పులూరు, మండలాలలో హాత్ సే హాథ్ జోడో పాదయాత్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఈరవత్రి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మోసం చేసేందుకే బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ ఊహత్మకంగా రాష్ట్రంలో వెస్ట్ బెంగాల్ తరహాలో రాజకీయం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు మరోసారి ఈ పార్టీలు చేసే రాజకీయ కుట్రలను తిప్పుకొట్టేందుకే, ఈ రెండు పార్టీలు చేస్తున్న అవినీతిని ప్రజల సమక్షంలో ఉంచడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్షమని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సలహాలు సూచనలను పరిగణంలోకి తీసుకునేందుకు ఇప్పటికే రెండుసార్లు సోనియా గాంధీ తో పాటు రాహుల్ గాంధీని కలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. కొత్త చేరికలు త్వరలో ఉంటాయని నాయకులు అభ్యంతరాలు పెట్టిన చేరికలు మాత్రం ఆ పోద్దని రాహుల్ గాంధీ సూచించడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు. పార్టీ మేలు జరిగే అవకాశం ఉంటే కచ్చితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ముందుగానే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ చేరిక అనేది అధిష్టానం పరిధిలో ఉందని ఆయన అన్నారు. బట్టి విక్రమార్క యాత్ర ఏఐసీసీ కార్యక్రమం లో తాను హాజరవుతానని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి భేదాలు లేవని కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఉన్నత పదవులు ఉన్న ప్రతి నాయకుడు వివిధ రూపాలలో పాదయాత్ర పాదయాత్ర నిర్వహించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను సూచించడానికి పాదయాత్ర వంటి లక్ష్యాన్ని ఎంచుకున్నామని ఆయన అన్నారు.కేసీఆర్ అవినీతిలో బీజేపీ చెస్తూన్న ఆరోపణలు 1 శాతం మాత్రమేనని,టి.ఆర్.ఎస్ పార్టీ కి 1000 కోట్ల నిధులు వచ్చాయని అవి ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పడం లేదు అని , కేవలం100 కోట్ల కోసం రాద్ధాంతం చేస్తున్న బీజేపీ నేతలు 1000 కోట్ల నిధుల పై ఎందుకు స్పందించడం లేదు ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ బి.ఆర్.ఎస్. ది వీధి నాటకం ఓట్ల కోసం పాము ముంగిస ఆట ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని గొప్పగా చెప్పుకుంటుంది తప్ప వచ్చే ఎన్నికల్లో మాత్రం ఘోరంగా పరభవం తప్పదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదివరకే జరిగిన వివిధ రాష్ట్రాలలో బిజెపి పార్టీకి సరైన సీట్లు రాకపోవడంతో చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందేనని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను ప్రవేట్కరణ చేసి ఆ సంస్థలను ఆదాని, అంబానీ వంటి మిత్రులకు కట్టబెట్టి దేశాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తను చేస్తున్న హాథ్ సే హాథ్ జొడో పాదయాత్రకు ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై చేసిన అనుచిత వ్యాఖ్యలు కరెక్ట్ కావని రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో తనపై వచ్చిన ఆరోపణలు ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగరవేశానని దేశద్రోహులను పెట్టిన జైలులో నన్ను పెట్టారని ఆయన అన్నారు. బిజెపి పార్టీ నాయకులకు అయినా గాని, బిఆర్ఎస్ పార్టీల నాయకులకు భవిష్యత్తులో జైలు పాలు కావడం ఖాయమని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ అనిల్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కమిటీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డుల్లో రైతన్నలకు భోజనం..

కేవలం రూ. 5 మాత్రమే..!

తెలంగాణ సర్కారు యోచన

త్వరలో విధివిధానాల ఖరారు

హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు ఐదు రూపాయలకే భోజన సౌకర్యం కల్పించాలనా తెలంగాణ సర్కార్ యోచిస్తోంది. దీనిక సంబంధించిన విధివిధానాలను త్వరలో ఖరారు చేయనుంది. రాష్ట్రంలో 192 ప్రధాన మార్కెట్ యార్డులు, 87 సబ్ యార్డులలో వీటన్నింటికీ కలిపి సీజయ్ సమయంలో రోజూ దాదాపుగా 8 వేల నుంచి 10 వేల మంది వస్తుంటారు. మార్కెట్ యార్డుల్లో ప్రస్తుతం భోజన సౌకర్యాలు లేవు. ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను తీసుకొచ్చి రైతులు రోజంతా యార్డులోనే ఉంటారు. ఒక్కోసారి రాత్రిపూట కూడా అక్కడే ఉండాల్సి వస్తుంది. దీంతో యార్డుకి దగ్గరల్లో ఉన్న క్యాంటీన్లు, హోటళ్లకు వెళ్లి భోజనాలు చేస్తారు. అధిక శాతం యార్డుల్లో మంచినీటి వసతి కూడా లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. అందువల్ల రైతులకు రాయితీపై, భోజన సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నజర్ పెట్టింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అన్నపూర్ణ పథకం ద్వారా పట్టణాలు, నగరాల ఆస్పత్రుల్లో సహాయకుల కోసం రూ. 5 కి భోజనం అందిస్తున్నారు. ఒక్కో భోజనానికి ప్రభుత్వం రూ. 21 రాయితీ చెల్లిస్తోంది. ఈ పథకాన్ని మార్కెట్ యార్డులకూ విస్తరించాలని భావిస్తోంది. 36 రైతు బజార్లో ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మంది రైతులకు భోజన సౌకర్యం కల్పించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా 36 రైతు బజార్‌లు ఉన్నాయి.. వీటికి వేయి మందికి పైగా రైతులు కూరగాయలు తెస్తున్నారు. రైతు బజార్లలోనూ భోజన వసతుల్లేవు. అక్కడ కూడా ఐదు రూపాయలకు భోజన సౌకర్యం కల్పించనున్నారు. అయితే ఈ పథకానికి ప్రభుత్వం నుంచే కాకుండా.. దాతలు, వ్యాపార సంఘాల వారు, స్వచ్ఛంద సంస్థల అధికారులు, చైర్మన్లు భోజన వసతి కల్పించేందుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. మిగిలిన యార్డుల్లోనూ దాతలు ఎవరైనా పూర్తి ఖర్చు భరించేందుకు ముందుకొస్తే ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారుల ఆధ్వర్యంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించాలని సర్కార్ భావిస్తోంది.



## మోదీ వల్లే అవార్డు వచ్చిందని చెప్పుకుంటారేమో..

కేటీఆర్ వీడియో వైరల్



హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): దేశం మొత్తం ట్రిపుల్ ఆర్ ఆస్కార్ అవార్డును సంబరాలు చేసుకుంటుంది. సెలబ్రిటీలంతా ట్రిపుల్ ఆర్ టీమ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ మూవీ టీమ్‌కు తెలంగాణ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాంగ్‌ను రాసిన చంద్రబోస్ కు కూడా ఆయన కంగ్రాట్స్ చెప్పారు. అయితే.. అప్పట్లో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ట్రిపుల్ ఆర్ పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ట్రిపుల్ ఆర్‌పై మంత్రి కేటీఆర్ వార్నింగ్ డైలాగులు పోస్ట్ చేస్తూ నెటిజన్లు ఆయనతో పాటు ఆటలాడుకుంటున్నారు. ట్రిపుల్ ఆర్ షూటింగ్ సందర్భంగా రాజమౌళి బృందం ఎన్టీఆర్ లుక్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ తలపై ముస్లిం క్యాప్ ధరించి కనిపించారు. బండి సంజయ్ వాటిపై తీవ్రంగా విమర్శించారు. ఆ సీన్లు మార్చకుంటే సినిమా ఆపేస్తామని కూడా హెచ్చరించారు. సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నిస్తే కొడతామని అన్నారు. థియేటర్లకు ఎవరూ వెళ్లొద్దని వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఆ సమయంలో బండి సంజయ్ సహా కొందరు బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆస్కార్ లెవెల్లో ట్రిపుల్ టీమ్‌ని పొగుడుతూ బండిసంజయ్ చేసిన ట్వీట్ ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఇంత గొప్ప కళాఖండంపై కొందరు విషం చిమ్మారంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు రీ-ట్వీట్ చేస్తున్నారు. అయితే ఆర్ఆర్ఆర్ మూవీ విడుదల సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను కొణతం దిలీప్ గుర్తు చేశారు. అయితే ఆర్ఆర్ఆర్ చిత్రంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇలాంటి ద్వేషపూరిత వ్యక్తులను దూరంగా ఉంచుదాం అని పేర్కొన్నారు.కాగా దిలీప్ చేసిన ట్వీట్ ను రీట్వీట్ చేసారు మంత్రి కేటీఆర్.. నాటు నాటు పాటకే మోదీకి అవార్డు వచ్చిందని ఇలాంటి మతోన్మాదులు చెబుతారని కేటీఆర్ అన్నారు. అప్పట్లో ట్రిపుల్ ఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తి ఇప్పుడు ఆస్కార్ విష్ చేయడంపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఏ ఎండకు నీడ సరిపోదన్నట్లుగా విమర్శలు చేస్తున్నారు. బీజేపీ నేతల మాటలకు భయపడి ఉంటే నేడు తెలుగు సినిమా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్కార్ అవార్డును గెలుచుకునేదా..? ప్రపంచ వేదికపై భారతదేశం పేరు, తెలంగాణ పేరు మా రుమోగుతుందా? ప్రస్తుతం అవార్డు రాగానే శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్లు చేస్తున్నారు బీజేపీ శ్రేణులు. బెదిరించే వాళ్లే.. అవార్డు వస్తే సంబరా లు చేసుకోవడం బీజేపీకి ద్వంద్వ నీతి అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## విచారణకు రావాల్సిందే..!

హైదరాబాద్, మార్చి 13 (మనం న్యూస్): తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ సోమవారం నాడు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 15న ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది.ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కూడా బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించబోనని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను సుమోటోగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తీసుకుంది. ఈ నెల 15 తేదీన ఉదయం 11 గంటలకు బండి సంజయ్ విచారణకు రావాలని మహిళా కమిషన్ నోటీసులను జారీ చేసింది.ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీలో బండి సంజయ్ ఉన్నారు. మరి మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులపై ఆయన ఎలా స్పందిస్తారు అనేది ఉత్కంఠగా మారింది. బండి సంజయ్ మహిళా కమిషన్ ముందు హాజరవుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. మార్చి 15వ తేదీన రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. మహిళా కమిషన్ ముందు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా ఉమెన్స్ కమిషన్ హెచ్చరించింది.

### స్వల్ప వాగ్వివాదం మినహా

## ప్రశాంతంగా పోలింగ్



రేణిగుంట, మార్చి 13, మనం న్యూస్ : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రేణిగుంట పోలింగ్ స్టేషన్లలో సోమవారం జరిగాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నారు .రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. వీటిలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఒకటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీల కోసం కేటాయించారు. వైకాపా, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో మోహరించినప్పటికీ



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో అర్బన్ సీఐ రామచంద్ర రెడ్డి, గాజుల మండ్యం ఎస్సై తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. 2998 ఓట్లకు 2135 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 126 ఓట్లకు 120 ఓట్లు పోలయ్యాయి. ఎమ్మెల్సీ పట్టభద్రులకు సుమారు 71.21శాతం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 95.23 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం పట్టభద్రులు వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో కలిసి పోలింగ్ జరుగుతున్న ప్రాంతాలను సందర్శించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, వైకాపా మండల ఇన్చార్జి బియ్యపుపవిత్ర రెడ్డి, పోలింగ్ బూతుల సందర్శించారు.టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పోలింగ్ సెంటర్ వచ్చి పార్టీ నేతలను కలిశారు.పోలింగ్ చివరి దశలో వైకాపా, టిడిపి నేతలకు స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంత పరిచారు.

## దృష్టి లోపం లేని తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

### - రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, మార్చి 13 (మనం బ్యూరో) : దృష్టి లోపం లేని తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కార్పోరేషన్ 14వ డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దృష్టి లోపాలను నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జనవరి 19వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 100 రోజుల పాటు 55 బృంధాలతో విజయవంతంగా కొనసాగుతున్నదని, జూన్ వరకు నిర్వహించే రెండవ విడుత కంటి వెలుగులో జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న వైద్య బృందాలు పర్యటించి ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, శిబిరాలకు వచ్చిన ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి వారికున్న దృష్టిలోపాన్ని బట్టి రీడిరగ్ గ్లాసులను పంపిణీ చేస్తున్నారన్నారు. దూరపు చూపు సమస్య ఉన్న వారికి ప్రిస్కిప్షన్ కళ్ళజోళ్లను ఇండెంట్ పెట్టడం జరుగుతుందన్నారు.వీటితో పాటు విటమిన్ ఏ, డీ, బీ కాంప్లెక్స్ మాత్రలు, కండ్లల్లో వేసుకోవడానికి చుక్కల మందును అందజేస్తున్నార న్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న ప్రతి చోట ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుం టున్నారని, ఎవ్వరూ దృష్టిలోపం లేకుండా మంచి చూపుతో ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి పరీక్షలను నిర్వహించిన అనంతరం వారికి కళ్ళఅద్దాలను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఇప్పటి వరకు కంటి వెలుగు శిబిరాల నిర్వహణ, కళ్ళజోళ్ళ పంపిణీ వివరాలు అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణా, కూరాకుల వలరాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ క్రిష్ణలాల్, వైద్యులు బాలకృష్ణ, సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

### - పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, మార్చి 13 (మనం బ్యూరో) : జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో కలెక్టర్ పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఓ.అర్.ఎస్. ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వచే యుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి

## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి. శ్రీ ఎం.రవి ప్రకాష్

చితూరు,మార్చి 13, మనం న్యూస్: క్యూలైనులు, ఎన్నికల తీరును అనంతపురం రేంజ్ డి.ఐ.జి. ఎం.రవి ప్రకాష్, జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి,తో పాటు పరిశీలించారు. భద్రత చర్యలను పర్యవేక్షించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు భద్రతాపరమైన సూచనలు చేస్తూ ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం విధులు కొనసాగాలని, విధులలో ఉన్న పోలీసు అధికారులకు డి.ఐ.జి. సూచించారు.ఈ సందర్బంగా డి.ఐ.జి. మీడియా తో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఎటువంటి అల్లర్లు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఓటు హక్కు కలిగిన వారు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రిసైడింగ్ ఆఫీసర్ పిలిస్తేనే పోలింగ్ బూత్ లోనికి పోలీసులు వెళ్ళాలని సిబ్బందికి తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోని పోలీసు సిబ్బంది ఓటర్లను ఫ్రిస్కింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేసారు.డి.ఐ.జి.తో పాటు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, ఐ.పి.ఎస్, చిత్తూరు ఎస్.డి.పి.ఓ. కె.శ్రీనివాస మూర్తి, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







## సూత్రధారి...ఎవరు...?

**-వెలుగులోకి నకిలీ రసీదుల దందా**
**-ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్రమ తంతు**
**-మున్సిపల్ అధికారుల అప్రమత్తం**
**-అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగిపై కేసు నమోదు**
**-పర్యవేక్షణ లోపంపై పుర అధికారులు దృష్టి సారించేనా**
**-సంబంధిత ఉద్యోగుల ప్రమేయం లేకుండానే చిరు ఉద్యోగి అక్రమాలు చేయడం సాధ్యమా**
**-తీగ లాగితే దొంగలంతా దొరికేనా**
**-ఏళ్ల తరబడి నకిలీ రసీదు తంతు కొనసాగుతున్న కళ్లులేని కబోదుల్లా అధికారులు**








సూర్యాపేట మార్చి 13 మనం ప్రతినిధిః ఆదర్శ మున్సిపాలిటీగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సూర్యాపేట మున్సిపాలిటీలో వెగులు చూసిన నకిలీ రసీదుల దందా..... ఎటువైపుకు దారి తీస్తుందోనని ఉత్కంఠగా అటు ఉద్యోగులు, ఇటు పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్నారు...... ఆదివారం రోజున అక్రమంగా నకిలీ రసీదుల తంతు నడుపుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బండారం బయట పడటంతో ఒక్కసారిగా అధికా రులు అప్రమత్తం అయ్యారని తెలుస్తుంది.ఈ తతం గం బయట పడటంతో సంబంధిత అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సదురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై పిర్యాధు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ అక్రమ తంతుకు సహకరించిన పట్టణంలోని మీసేవ కేంద్రం నిర్వహుకునిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. గత 7 సంవత్సరాలుగా ఈ నకిలీ రసీదు పర్వం కొనసాగు తున్న ఈ విషయం ఎవరికి తెలియకపోవడం కొంత ఆశ్చర్యానికి గురి చేస్తుంది..... కేవలం ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఇంతటి సాహసానికి పునుకున్నాడా లేకా ఇతనికి ఎవరైన అధికారులు సహకరించరా..... అనే సందేహాలు అటు పట్టణ ప్రజల్లో, ఇటు పాలకవర్గాల్లో వ్యక్తమవడం గమనార్హం... అయితే గత 2016 నుండి ఈ అక్రమ నకిలీ రసీదుల దందా కొనసాగుతున్నట్లు అధికారులు ఆదివారం విలేకరుల సమావేశంలో బహిరంగపరచడం తెలిసిన విషయమే...... ఈ అక్రమ నకిలీ రసీదుల దందాలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఎంత మేరకు సొమ్ము చేసుకున్నడే విషయాన్ని అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిస్తుంది... ఇప్పటికే ఈ సంఘటనతో అప్రమత్తం అయిన అధికారులు పన్నులను వసూలు చేసే బాధ్యతలను నిర్వహిస్తున్న సిబ్బం దిని తమ వద్దనున్న రసీదు పుస్తకాల వివరాలను తెలపాలని ఆదేశించినట్లు సమాచారం... సాధారణంగా బిల్లుల వసూల్లో భాగంగా రోజువారి కలెక్షన్ చూసుకో వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉన్నది, కాని ఇన్ని సంవత్సరాలుగా అక్రమ దందా కొనసాగుతున్న ఈ విషయాన్ని గుర్తించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందోంది..... అధికారులు పర్యవేక్షణలో ఏమైన లోపం ఉన్నదా అనే సందేహం కూడా కలుగుతుంది..... ఎందుకంటే ప్రతి రోజువారి కలెక్షన్ మున్సిపల్ ఖతాలో జమ చేయాల్సి ఉంటుంది.... కానీ అలా చేయకుండా ఈ అక్రమ తంతును నడపడం వెనుక ఎవరి ప్రమేయం ఉందోననే అనుమనం కలుగుతుంది...... గత సంవత్సరం 2022 లో ఆన్‌లైన్ విధానం అమల్లోకి వచ్చిన, ఇప్పటివరకు ఆ ప్రక్రియను మున్సిపాలి టీలో అమలు పరచకపోవడానికి గల కారణం ఏమిటో అర్థం కావడంలేదు.... రసీదు ఇచ్చే విధానం దుకాణదారులు, చిరువ్యాపారుల నుండి కొలతలను బట్టి ఆయా దుకాణాలకు, వ్యాపారం నిర్వహిస్తున్న దానికి అనుగుణంగా మున్సిపల్ సిబ్బంది పన్ను రుపేణా రసీదు ఇవ్వాల్సి ఉంటుంది, కానీ తమ దగ్గర ఉన్న నకిలీ రసీదును అడ్డం పెట్టుకుని దుకాణాదారునికి ఇష్టరీతిన నకిలీ రసీదుల ను ఇచ్చి అక్రమ వసూలు తెరలేపారు....... వీటన్నిటి చూస్తే అధికారుల నిద్రవస్థకు అద్ధంపడుతుంది..... ఈ నకిలీ రసీదు భారీ కుంభకోణానికి సంబంధించిన విచారణ నిస్పక్షపా తంగా చేపడితే మరింతగా అవినీతి వసుళ్ల పర్వం బయట పడుతుందనటంలో సందేహం లేదు.....

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 13 (మనం న్యూస్):
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహిస్తోన్నట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన దుర్గం శరత్ చంద్ర తన తాతకు సంబంధించిన ఆస్తిని తన తండ్రి నకిలీ పత్రాలు సృష్టించి ఆధీనంలో ఉంచుకున్నారని, తన తాతకు చెందిన ఆస్తిని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (టి) మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన బోనగిరి శ్వేత తన భర్త పేరిట గ్రామ శివారులో గల భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లు బాయి తనకు చెందిన పోడుభూమిని కవులు కొరకు ఇతరులకు ఇవ్వడం జరిగిందని, అధికారులు సర్వే చేయు సమయంలో వారి పేర్లు నమోదు చేశారని, సవరించి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన కలగూర శైలజ తాను ఎస్. సి. కార్పొరేషన్ రుణం కొరకు దరఖాస్తు చేసుకున్నానని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెజ్జూరు మండలం మర్తిడి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లు బాయి 67 సంవత్సరాల వయసు కలిగి వృద్ధురాలిని అయిన తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్‌పిడిడికి ఎంపికైన కరీంనగర్ డెయిరీ

**- పాల ఉత్పత్తిదారులకు మరింత సౌకర్యాలు కల్పిస్తాం**
**- అన్ని రంగాల్లో కరీంనగర్ డెయిరీని ముందంజలో నిలుపుతాం**
**-డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు**




కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 13 (మనం న్యూస్): కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కరీంనగర్ డెయిరీ) ప్రతిష్టాత్మకమైన నేషనల్ ప్రాజెక్టు డెయిరీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు ఎంపికైనట్లు డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు తెలిపారు. జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజన్సీ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తోన్న ఈ ప్రాజెక్టు సహాయంతో డెయిరీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడంతో పాటు పాల ఉత్పత్తిదారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. సోమవారం డెయిరీలో రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, నగర మేయర్ సునీల్‌రావులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022-23 నుంచి ప్రారంభమైన ఈ పథకం, 2025-26 వరకు అమలవుతూ 2026-27 వరకు కొనసాగనున్నట్లు చెప్పారు. పాల సేకరణ భవనాలు, పాల పరీక్ష యంత్రాలు, పాల క్యాన్లు, పాల సేకరణ యూనిట్లు, ఫర్నీచర్, సైన్ బోర్డు, నిర్వహణ వంటి సదుపాయాలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పశువుల దాణా ప్లాంటు, ఖనిజ మిశ్రమం ప్లాంటు, 1.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో పెరుగు తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు మార్కెటింగ్ మౌళిక సదుపాయాలకు మద్దతు, వాక్ ఇన్ కోల్డ్ స్టోర్ మిల్క్ పార్లర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి






ఖమ్మం, మార్చి 13 (మనం బ్యూరో) : ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు అధికారులతో కలిసి ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కేంద్రంలోనూ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని, ప్రాథమిక చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారంతోపాటు, పరీక్షల పట్ల విద్యార్థులలో నెలకొని ఉన్న ఆందోళనను దూరం చేసేలా కౌన్సిలింగ్ అందించేందుకు వీలుగా వైద్యారోగ్యశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన టెలీ మానస్ - 14416ను వినియోగించుకోవచ్చని సూచించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిచేలా చూడాలని, ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం కల్పించకూడదన్నారు. ప్రతి కేంద్రంలోను త్రాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, ఇతర కనీస సదుపాయలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను నేరుగా వెబ్-సైట్ ద్వారా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. హెటీటీపీ ://టీఎస్‌బీఐఈ. సీజీజీ. జీఓవీ. ఇన్ సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందవచ్చని సూచించారు. ఎక్క డైనా కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వన ట్లయితే, విద్యార్థులకు సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నేరుగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకుగాను ప్రభుత్వం చేసిన ఏర్పాట్ల గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయాలని ఆమె తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర స్థాయిలో 040-24601010, 24655027 నంబర్లతో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించి ఎలాంటి ఇబ్బం దులు ఉన్నా విద్యార్థులు కంట్రోల్ రూమ్ ను సంప్రదించవచ్చని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 63 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. 10 సిట్టింగ్ స్క్వాడ్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేశామ న్నారు. 17,890 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 17,967 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8.30 గంటల కల్లా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన అన్నారు.

# నాలుగో టెస్ట్ డ్రా...

## సీరిస్ కైవసం చేసుకున్న భారత్



అహ్మదాబాద్: అందరూ అనుకున్నట్టుగానే ఎలాంటి హైడ్రామా లేకుండా అహ్మదాబాద్ టెస్టు డ్రాగా ముగిసింది. తొలి రెండు టెస్టుల్లో గెలిచిన టీమిండియా.. మూడో టెస్టులో ఓడినా 2-1 తేడాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకుంది. మొట్టమొదటి సారిగా వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ గెలిచిన జట్టుగా టీమిండియా నిలిచింది. ఓవర్ నైట్ స్కోర్ 3/0 వద్ద ఆఖరి రోజు బ్యాటింగ్ స్టార్ట్ చేసిన ఆస్ట్రేలియా.. 78.1 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 175 పరుగులు చేసింది. ఆట నిలిపివేసే సమయానికి టీమిండియా కంటే 84 పరుగుల ఆధిక్యంలో ఆసీస్ జట్టు ఉంది. నైట్ వాచ్ మెన్‌గా వచ్చిన మధ్యూ కుహ్నేమన్ 6 పరుగులు చేసి అవుట్ కాగా ట్రావిస్ హెచ్ 163 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 90 పరుగులు చేసి అక్షర్ పటేల్ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. సీరిస్ మొదటి మూడు టెస్టుల్లో, నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో కూడా హాఫ్ సెంచరీ మార్క్ అందుకోలేకపోయిన ఐసీసీ నెంబర్ 1 టెస్ట్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ 213 బంతుల్లో 7 ఫోర్లతో 63 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. అతనితో పాటు స్టీవ్ స్మిత్ 59 బంతుల్లో 2 ఫోర్లతో 10 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు.పిచ్ ఎంతకీ బౌలర్లకు సహకరించకపోవడంతో పూర్తి ఓవర్ల పాటు ఆడినా వృథాయేనని భావించిన ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకి అంగీకరించారు. ఎంతకీ వికెట్లు పడకపోవడంతో శుభ్ మన్ గిల్, ఛతేశ్వర్ పూజారాలతో కూడా బౌలింగ్ రోహిత్ శర్మ చేయించాడు. శుభ్ మన్ గిల్ 79వ ఓవర్ లో ఓ బాల్ వేసిన తర్వాత రోహిత్, స్టీవ్ స్మిత్ తో మాట్లాడి డ్రాకి ఒప్పించడంతో మ్యాచ్ ముగిసిపోయింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 480 పరుగులకి ఆలౌట్ అయింది. ఓపెనర ఉస్మాన్ ఖవాజా 180 పరుగుల చేయగా కామెరూన్ గ్రీన్ 114 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు తీశాడు. బదులుగా టీమిండియా తొలి ఇన్నింగ్ లో 571 పరుగులకి ఆలౌట్ అయింది. విరాట్ కోహ్లీ 186 పరుగులు చేయగా శుభ్ మన్ గిల్ 128 రన్స్ చేశాడు.తన కెరీర్‌లో ఆరు టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించిన రోహిత్ శర్మకు ఇదే మొట్టమొదటి డ్రా.. తొలి నాలుగు టెస్టుల్లో విజయాలు అందుకున్న రోహిత్ శర్మ, ఇండోర్ లో జరిగిన మూడో టెస్టులో తొలి పరాజయాన్ని చవిచూశాడు. ఐసీసీ వరల్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కి ఇండియా-ఆసీస్ జట్లు అర్హత సాధించాయి. ఐపీఎల్ 2023 సీజన్ ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ లో టైటిల్ ఫైట్ లో పాల్గొంటాయి. ఇంగ్లాండ్ లో ది ఓవల్ లో జూన్ 7 టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



## 'నాటు నాటు'కు చిందేసిన గవాస్కర్



ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు ఆస్కార్ అవార్డు రావడంపై దేశమంతా సంబరాలు చేసుకుంటున్న వేళ టీమిండియా క్రికెటర్లు కూడా ఈ సంతోషాలలో భాగమవుతున్నారు. ఆర్ఆర్ఆర్ టీమ్‌కు విషెస్ చెబుతున్నారు. సాధారణంగా టీవీ షోలలో పెద్దగా హంగామా చేయని టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్.. నాటు నాటు పాటకు ఆస్కార్ రావడంపై ఎగిరి చిందేశాడు. ఈ పాటకు కాలు కదిపి డాన్స్ కూడా చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ఐదో రోజు ఉదయం స్టార్ స్పోర్ట్స్( తెలుగు) కామెంటేటర్స్ నాటునాటు గురించి మాట్లాడుకుంటుండగా అక్కడికి సునీల్ గవాస్కర్ వచ్చారు. ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ అవార్డు వచ్చినందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానంటు తెలిపారు. ఆర్ఆర్ఆర్ టీమ్‌కు సునీల్ గవాస్కర్ శుభాభివందనాలు తెలిపారు.

అయితే సునీల్ గవాస్కర్ సంగీత దర్శకుడు, రచయితతో ఆర్ఆర్ఆర్ టీమ్ మొత్తానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఇటివలే ఆ మూవీని చూశాను.. చాలా అద్భుతంగా ఉంది.. ఇంటర్నేషన్ వేదికలపై మరిన్ని అవార్డులు గెలిచేందుకు ఇది పూనాది కావాలి అని గవాస్కర్ అన్నారు. తాను చెప్పిన తర్వాత.. నాటు నాటు సాంగ్‌కు ఎన్టీఆర్, రాంచరణ్ సిగ్నేచర్ మూమెంట్‌తో అలరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన ట్వీట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. గవాస్కర్ తో పాటు భారత క్రికెటర్లు కూడా ఆర్ఆర్ఆర్ టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. సచిన్, దినేశ్ కార్తీక్, హార్దిక్ పాండ్యా, వీవీఎస్ లక్ష్మణ్, వీరేంద్ర సెహ్వాగ్ లు ట్రిపుల్ ఆర్ టీమ్‌కు కాంగ్రాట్స్ చెప్పారు. ఐపీఎల్ ఫ్రాంచైజీలు కూడా నాటునాటు పోస్టర్‌లతో రచ్చ రచ్చ చేశారు.

## ఇప్పుడు చెప్పండి...

### 3 రోజుల పిచ్ గొప్పదా? ఐదు రోజుల పిచ్ గొప్పదా?

### టీమిండియా మాజీ కోచ్ రవి శాస్త్రి



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ముగిసింది. సిరీస్ విజేతగా భారత్ నిలిచింది. అయితే.. ఈ సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఆట కంటే.. పిచ్‌లపైనే చర్చ ఎక్కువగా సాగింది. తొలి మూడు టెస్టులు మూడు రోజుల్లోపే ముగి యగా.. బ్యాటర్లకు అనుకూలించిన అహ్మదాబాద్ టెస్టు ఐదు రోజులూ సాగింది. అయితే ఎలాంటి ఫలితా న్నివ్వలేదు. ఈ పిచ్‌లపై మాజీ కోచ్ రవిశాస్త్రి మరోసారి స్పందించాడు. మూడు రోజుల్లోగా ముగిసి.. ఫలితాన్నిచ్చిన పిచ్లు గొప్పవా..? లేదా ఐదు రోజులూ జరిగి ఎలాంటి ఫలితం ఇవ్వని పిచ్ గొప్పదా? అంటూ రవిశాస్త్రి కామెంట్రీ బ్యాక్‌లోంచి ప్రశ్నించి ఈ అంశంపై మరోసారి చర్చను లేవనెత్తారు. 'మూడు రోజుల్లోగా ముగిసిన తొలి మూడు మ్యాచ్లో ఎక్కువ వికెట్లు పడ్డాయి.. ఐదు రోజులు జరిగిన నాలుగో టెస్టులో ఆ మ్యాచ్‌లతో పోల్చి తే చాలా తక్కువ వికెట్లు పడ్డాయి. దీనిపైనే చర్చ జరగాలి. మీకు ఇలాంటి పిచ్ కావాలా..? లేక వేరే పిచ్లా..?భారత పిచ్లపై ఆరోపణలు చేసిన వారంతా ఇప్పుడు సంతోషంగా ఉంటారనుకుంటా' అంటూ శాస్త్రి పేర్కొన్నాడు.తొలి రెండు టెస్టులు జరిగిన పిచ్‌లకు ఐసీసీ యావరేజ్ రేటింగ్ ఇవ్వగా.. మూడో టెస్టు జరిగిన పిచ్‌కు పేలవమని రేటింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక నాలుగో టెస్టు జరిగిన అహ్మదాబాద్ పిచ్‌కు ఎలాంటి రేటింగ్ ఇవ్వనుందో వేచి చూడాలి.

## ఇదొక సూపర్ సిరీస్..

### ఆ మ్యాచ్ ఫలితంపైనా ఓ కన్నేసి ఉంచాం

### టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్



అహ్మదాబాద్: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాలుగు టెస్టుల సిరీస్‌ను టీమ్ఇండియా 2-1తేడాతో సొంతం చేసుకుంది. వరుసగా నాలుగో సారి సిరీస్‌ను గెలుచుకోవడం కూడా రికార్డే. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు ఇద్దరు భారత క్రికెటర్లను వరించింది. అవార్డును ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ ఉమ్మడిగా సొంతం చేసుకున్నారు. అహ్మదాబాద్ వేదికగాజరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ టీమ్ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు వరుసగా రెండోసారి చేరుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన టెస్టులో శ్రీలంకపై న్యూజిలాండ్ విజయం సాధించ డమే దీనికి కారణం. ఇదే విషయంపైనా భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా స్పందించాడు. ఆసీస్‌తో నాలుగో టెస్టు ముగిసిన అనంతరం ప్రత్యేకంగా మాట్లాడాడు.''చాలా రోజుల తర్వాత తీవ్రమైన పోటీపడిన సిరీస్ ఇది. తీవ్రమైన ఒత్తిడిలోనూ ఆటగాళ్లు రాణించారు. తొలి టెస్టులోనే సెంచరీ సాధించిన కెప్టెన్ రోహిత్ శర్మ జట్టును ముందుండి నడిపించిన విధాన అద్భుతం. శుభ్మన్ గిల్ తొలి రెండు టెస్టుల్లో బెంచ్కే పరిమితమైనప్పటికీ.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. గత నాలుగైదు నెలలుగా గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇలాంటి యువ ఆటగాడి ఆటను చూడటం చాలా బాగుంది. నైపుణ్యాలను మెరుగుపర్చుకునేందుకు కఠినంగా శ్రమిస్తాడు. నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. అయితే, న్యూజిలాండ్ - శ్రీలంక మ్యాచ్ ఫలితం ఎలా ఉంటుందనేదానిపై మేం ఓ కన్నేసి ఉంచాం. ఈ టెస్టు లంచ్ బ్రేక్ సమయానికి ఆ మ్యాచ్ ఫలితం కూడా తేలిపోయింది. ఆసీస్‌కు అద్భుత మైన ఇద్దరు యువ స్పిన్నర్లు దొరికారు. మర్ఫీ, కునేమన్ చాలా చక్కగా బౌలింగ్ చేశారు. విదేశీ జట్లకు ఒకేఒక్క నాణ్యమైన స్పిన్నర్ను ఇప్పటి వరకు చూస్తూ ఉండేవాళ్లం. కానీ, ఈసారి మాత్రం లయన్‌తో పాటు వారిద్దరూ బాగా వేశారు. ఇక డబ్ల్యూటీసీ ఫైనల్ గురించి మేం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. అయితే తొలుత సిరీస్ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటాం'' అని రాహుల్ ద్రవిడ్ చెప్పాడు.

**ఆ సెషన్ సవాల్ విసిరింది: గిల్**

నాలుగో టెస్టులో ఆసీస్‌పై శుభ్మన్ గిల్ (128) సెంచరీ సాధించాడు. మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ.. ''నాథన్ లయన్ చాలా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ప్రతి మ్యాచ్లో ఎప్పుడూ అతడి మార్క్ మూడో రోజు తొలి సెషన్ చాలా సవాల్ విసిరింది. బ్యాటింగ్ చేయడానికి రోహిత్, నేనూ శ్రమించాల్సి వచ్చింది. మరీ ముఖ్యంగా లయన్ బౌలింగ్ చేసేటప్పుడు క్లిష్టంగా మారింది. బ్యాటర్కు ఎలాంటి అవకాశం ఇవ్వడు. ఆఫ్‌స్టంప్‌కు ఆవల నిలకడగా బంతులను సంధిస్తాడు'' అనిగిల్ తెలిపాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్



## న్యూజిలాండ్ చేతిలో శ్రీలంక ఓటమి

న్యూఢిల్లీ: కేన్ మామ టీమ్ఇండియాను ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేర్చాడు. ఇదేంటి..? న్యూజిలాండ్ క్రికెటర్ కేన్ విలియమ్సన్‌కు.. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరడానికి సంబంధం ఏంటని అనుకుంటున్నారా..? శ్రీలంకతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్లో సెంచరీతో న్యూజిలాండ్‌ను కేన్ విలియమ్సన్ విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఆసీస్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు డ్రా అయినా సరే టీమ్ఇండియా మాత్రం డబ్ల్యూటీసీ ఫైనల్‌కు వెళ్లిపోయింది. శ్రీలంకతో తొలి టెస్టులో 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి.. 70 ఓవర్లలో లక్ష్యాన్ని పూర్తి చేసిన న్యూజిలాండ్ రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కేన్ విలియమ్సన్ (121) సెంచరీతోపాటు డారిల్ మిచెల్ (81) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టామ్ లేథమ్ 24, డేవన్ కాన్వే 5, హెన్రీ నికోల్స్ 20, మిచెల్ బ్రాస్వెల్ 10, బ్లండెల్ 3 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 3, జయసూరియ 2.. రజిత, లాహిరు కుమార చెరో వికెట్ తీశారు. అంతకుముందు శ్రీలంక తొలి ఇన్నింగ్స్లో 355 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ దీటుగా స్పందించి 373 పరుగులు చేసి 18 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 302 పరుగులకు ఆలౌటైంది.

### ఫ్రెండ్స్ ఇద్దరూ..

అండర్ -19 నుంచి టీమ్ఇండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్ మంచి స్నేహితులు. గత కొంతకాలంగా టెస్టుల్లో సెంచరీ కోసం ఎదురు చూస్తున్న వీరిద్దరూ.. తాజాగా ఆ మార్కును సాధించారు. ఆసీస్‌పై నాలుగో టెస్టులో విరాట్ 186 పరుగులు సాధించగా.. ఇప్పుడు కేన్ చవరి వరకూ క్రీజ్లో నిలిచి 121 పరుగులు చేసి కివీస్ను గెలిపించాడు. విరాట్‌కది 28వ శతకం కాగా.. కేన్ 27వ సెంచరీని పూర్తి చేశాడు.

### పాయింట్ల పట్టికలో ఇలా..

డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతం 68.52 శాతంతో ఆసీస్ ఉండగా.. భారత్ 60.29 శాతంతో రెండో స్థానంలో కొనసాగుతోంది. అయితే వెస్టిండీస్‌పై సిరీస్‌ను గెలిచిన దక్షిణాఫ్రికా 55.56 శాతంతో మూడో స్థానంలోకి వచ్చింది. ఇక కివీస్ చేతిలో తొలి టెస్టులో ఓటమిపాలైన శ్రీలంక 48.48 శాతంతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఇప్పుడు భారత్ - ఆసీస్ నాలుగో టెస్టు డ్రాగా ముగిసినా స్థానాల్లో మార్పు ఉండకపోవచ్చు. కానీ, శాతం మారే అవకాశం ఉంది.

## ఆయన ధైర్యమే ఆస్కార్ కల నెరవేరేలా చేసింది..

### ప్రముఖుల ప్రశంసలు



ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'ఆస్కార్' అవార్డు ఈ ఏడాది 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాటకు రావడం పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నాటి కల నేడు సాకారమైందన్నారు. ఈ మేరకు 'ఆర్ఆర్ఆర్' టీమ్‌ను ప్రశంసిస్తూ సోషల్మీడియాలో పోస్టులు పెట్టారు.''నాటు నాటు' ప్రపంచ ఖ్యాతి సొంతం చేసుకుంది!! ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అవార్డును దక్కించుకున్న 'ఆర్ఆర్ఆర్' టీమ్ సభ్యులందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. 'ఆస్కార్' అనేది ఇప్పటివరకూ భారత్‌కు ఒక కలగా ఉండేది. కానీ, రాజమౌళి విజన్, ధైర్యం, నమ్మకం మనకు అవార్డు వచ్చేలా చేసింది. కోట్లాది భారతీయుల హృదయాలు గర్వం, సంతోషంతో నిండిన క్షణాలివి'' అని చిరంజీవి అన్నారు.''భారతీయులందరూ గర్వపడేలా ఆస్కార్ పురస్కారాన్ని అందుకున్న 'ఆర్ఆర్ఆర్' చిత్ర సంగీత దర్శకులు కీరవాణి, గీత రచయిత చంద్రబోస్‌కు హృదయపూర్వక అభినందనలు. ఈ వార్త విని ఎంతో సంతోషించాను. ఆస్కార్ 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్'గా నిలిచిన 'నాటు నాటు' ప్రపంచం నలువైపులా ప్రతి ఒక్కరితో డ్యాన్స్ చేయించింది. ప్రతిష్ఠాత్మక స్టేజ్‌పై పాటను ఆలపించడం.. అవార్డును అందుకోవడంతో భారతీయ సినిమా ఖ్యాతి మరోస్థాయికి చేరింది. ఇంతటి ఘనత సొంతమయ్యేలా చేసిన దర్శకుడు రాజమౌళి, నటులు రామ్‌చరణ్, ఎన్టీఆర్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, నిర్మాత డీవీవీ దానయ్య ఇతర బృందానికి నా అభినందనలు'' అని పవన్‌కల్యాణ్ తెలిపారు.''వావ్!! భారతదేశం గర్వించే చరిత్రాత్మక క్షణాలివి. అందరి నమ్మకాలను నిజం చేస్తూ ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు' ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇంతటి గొప్ప పురస్కారాన్ని అందుకున్న 'ఆర్ఆర్ఆర్' టీమ్ మొత్తానికి నా అభినందనలు'' అని టీడీపీ నేత లోకేశ్ తెలిపారు.''చరిత్ర సృష్టించాం. భారతీయలందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు'' అని రవితేజ అన్నారు.ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుని గెలుపొందిన 'ఆర్ఆర్ఆర్' చిత్రబృందానికి నా హృదయపూర్వక అభినందనలు. 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఉత్తమ పాటగా ఆస్కార్‌ను సొంతం చేసుకోవడం భారతీయ సినీ చరిత్రలో అపూర్వ ఘట్టం. తెలుగు జాతితోపాటు దేశం గర్వించదగిన విజయమిది. స్వరకర్త కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, 'ఆర్ఆర్ఆర్' చిత్రబృందానికి శుభాకాంక్షలు. అలాగే బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌గా ఆస్కార్‌ను అందుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'టీమ్కు నా అభినందనలు'' అని బాలకృష్ణ అన్నారు.

మనం సినిమా

## ఎన్టీఆర్.. నీతో మళ్లీ డ్యాన్స్ చేయాలని ఉంది: రామ్‌చరణ్



హైదరాబాద్, మార్చి 13: 'నాటు నాటు' పాటకు ఆస్కార్ వరించడం పట్ల రామ్‌చరణ్ ఆనందం వ్యక్తం చేశారు. 'ఆర్ఆర్ఆర్' టీమ్ మొత్తానికి ధన్యవాదాలు చెబుతూ ఆయన ఓ ఎమోషనల్ నోట్ షేర్ చేశారు. మరోసారి తారక్‌తో డ్యాన్స్ చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే, ఈ అవార్డు భారతీయ నటీనటులందరి సొంతమని అన్నారు. ''మా జీవితాల్లోనే కాకుండా భారతీయ చలన చిత్ర చరిత్రలో 'ఆర్ఆర్ఆర్' ఎంతో ప్రత్యేకమైనది. 'ఆస్కార్' అవార్డు సొంతమయ్యేలా చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవా దాలు. నేనింకా కలలోనే ఉన్న భావన కలుగుతోంది. రాజమౌళి, కీరవాణి.. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అత్యంత విలువైన రత్నాలు. 'ఆర్ఆర్ఆర్' వంటి మాస్టర్‌పీస్‌లో నన్ను భాగం చేసిన వారిద్దరికీ ధన్యవాదాలు. ప్రపంచ వ్యాప్తంగా 'నాటు నాటు' అనేది ఒక భావోద్వేగం. ఆ ఎమోషన్‌కు రూపమిచ్చిన గేయరచయిత చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, కొరియోగ్రాఫర్ ప్రేమ్రక్షిత్‌కు ధన్యవాదాలు. నా బ్రదర్ ఎన్టీఆర్, కో-స్టార్ అలియాభట్‌కు ధన్యవాదాలు. తారక్.. నీతో మళ్లీ డ్యాన్స్ చేసి రికార్డ్స్ క్రియేట్ చేయాలని ఆశపడుతున్నా. ఎంతగానో సపోర్ట్ అందించిన అభిమానులందరికీ నా కృతజ్ఞతలు'' అని రామ్‌చరణ్ పేర్కొన్నారు.

# 'డు యూ నో నాటు'..

### ఆస్కార్ వేదికపై పాటను పరిచయం చేసిన దీపిక

భారతీయ సినీ రంగంలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తూ తెలుగు పాట 'నాటు నాటు' సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్ పురస్కారాన్ని అందుకుంది. దీంతో లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ 'నాటు నాటు'తో దద్దరిల్లింది. ఈ అవార్డు ప్రకటనకు ముందు ఈ పాటను ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పరిచయం చేయగా.. ఆ తర్వాత గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ లైవ్‌లో పాడారు. ఈ సందర్భంగా పాట నేపథ్యం గురించి అవార్డుల వేడుకకు హాజరైన వారికి దీపిక ప్రత్యేకంగా వివరించడం విశేషం. ''తిరుగులేని గానబృందం.. ఉర్రూతలూగించే బీట్స్.. అదరహో అనిపించిన స్టెప్పులు ఈ పాటను ప్రపంచ సంచలనంగా మార్చేశాయి. విప్లవకారులు అల్లూరి సీతారామ రాజు, కొమరం భీమ్ మధ్య స్నేహాన్ని చాటిచెప్పిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని కీలక సన్నివేశంలో వచ్చే పాట ఇది.



దీన్ని తెలుగులో పాడటంతో పాటు వలసవాద వ్యతిరేక ఇతివృత్తాన్ని సజీవంగా ప్రదర్శించడంతో ఇది సంచలనం సృష్టించింది. యూట్యూబ్, టిక్‌టాక్‌లలో కోట్లాది వీక్షణలను సొంతం చేసుకోవడమే గాక.. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో థియేటర్లలో ప్రేక్షకుల చేత స్టెప్పులు వేయించింది. అంతేనా.. భారత సినీ ఇండస్ట్రీ నుంచి ఆస్కార్‌కు నామినేట్ అయిన తొలి పాటగా ఘనత సాధించింది. 'డు యూనో నాటు?' తెలియకపోతే ఇప్పుడుతెలుసుకుంటారు. 'ఆర్ఆర్ ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడంతో అక్కడున్న వారంతా చప్పట్లతో స్వాగతం పలికారు.

**డాల్బీ థియేటర్‌లో అరుదైన ఘనత..**

దీపిక పరిచయం తర్వాత గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ లైవ్‌లోపాడగా.. వెస్ట్రన్ డ్యాన్సర్లు తమ డ్యాన్స్‌తో అలరించారు. ఈ పాట ప్రదర్శన సమయంలో ఆస్కార్ వేడుకకు వేదికైన డాల్బీ థియేటర్ మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. ప్రదర్శన పూర్తయిన తర్వాత వేదికలో పాల్గొన్నవారంతా లేచి నిల్చుని చప్పట్లతో అభినందించడం విశేషం.

**సగర్వ క్షణాలు..**

ఆస్కార్‌లో దీపిక 'నాటు నాటు'ను పరిచయం చేసిన వీడియో ఇప్పుడు సోషల్మీడియాలో వైరల్‌గా మారింది. ప్రతి భారతీయుడు గర్వపడే క్షణాలివి అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ వేడుకలో దీపిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ డిజైనర్ లూయిస్ విట్టన్ రూపొందించిన నలుపు రంగు క్లాసిక్ గౌను ధరించిన నటి.. మెడలో కార్టియర్ నెక్‌పీస్‌లో హుందాగా కన్పించింది. ఆ ఫొటోలను దీపిక ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ప్రస్తుతం అవి వైరల్ అయ్యాయి. ఆమె క్వీన్ అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఆస్కార్.. విజేతలు వీరే..!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఆస్కార్' అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రం ఏకంగా ఏడు అవార్డులను అందుకుని విజయకేతనం ఎగురవేసింది. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి అవార్డులు ఆ చిత్రానికే వరించాయి. ఆ తర్వాత 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్' చిత్రానికి నాలుగు అవార్డులు వచ్చాయి. 'ది వేల్' రెండు కేటగిరిల్లో ఆస్కార్ సొంతం చేసుకుంది. మరోవైపు, మన దేశం నుంచి నామినేట్ అయిన 'ఆర్ఆర్ఆర్' ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో 'నాటు నాటు'పాటకు ఆస్కార్ దక్కింది. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగం నుంచి 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' అవార్డును సొంతం చేసుకుంది.

**95వ ఆస్కార్ అవార్డు విజేతల జాబితా ఇదే!**

ఉత్తమ చిత్రం: ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్

ఉత్తమ దర్శకుడు: డానియెల్ క్వాన్, డానియెల్ షైనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)

ఉత్తమ నటుడు: బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్)

ఉత్తమ నటి: మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)

ఉత్తమ ఒరిజినల్ సాంగ్: నాటు నాటు (ఆర్ఆర్ఆర్)

ఉత్తమ సహాయ నటుడు: కి హుయ్ క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)ఉత్తమ సహాయ నటి: జామీ లీ కర్టిస్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)బెస్ట్ కాస్ట్యూమ్ డెజైన్: రూథ్ కార్టర్ (బ్లాక్ పాంథర్: వకండా ఫరెవర్)

ఉత్తమ స్క్రీన్‌ప్లే: డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)ఉత్తమ సినిమాటోగ్రఫీ: జేమ్స్ఫ్రెండ్ (ఆల్ క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్ ఫ్రంట్)ఉత్తమ ఎడిటర్: పాల్ రోజర్స్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)

ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ : ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్ (జర్మనీ)

డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ : అలెక్సీ నవానీ

బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్: ఎలిఫెంట్ విస్పరర్స్

బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ : క్రిస్టియన్ ఎం గోల్ బెక్ ( ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్)

బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ : అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్)

బెస్ట్ సౌండ్ : టాప్గన్: మావెరిక్



బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్: ది వేల్

బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్: పినాషియో

లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్: ఏన్ ఐరిష్ గుడ్‌బై

యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్: ద బాయ్, ద మోల్, ద ఫాక్స్, అండ్ ది హార్స్

ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే: షెరా పాల్లే (ఉమెన్ టాకింగ్)

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.